# జనం రిపోర్టర్

తెలుగు దినపత్రిక

సంపుటి : 01 సంచిక : 167 ఎడిటర్ : మార్పు సాయికుమార్ పేజిలు : 08, వెల రూ. 5రూ/ గురువారం - 10 - అక్టోంబర్- 2024

Published From Kurnool : Circulated at 'Kurnool Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor,, Kadapa, Anantapuram, Hyderabad



విలేకరులు కావలెను.

Janam Reporter

ఆంధ్ర, తెలంగాణలో వెలువడుతున్న జనం రిపోర్టర్ దినపత్రికకు జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్స్, మండల రిపోర్టర్స్, కంట్రీబ్యూటర్స్, యాడ్ ఎగ్జిక్యూటీవ్స్ కావలెను. తెలుగు భాషపై అవగాహన, వార్తలు వ్రాయుగల సత్తా ఉన్న కొత్త వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

మరిన్ని వివరములకు: www.janamreporter.com

9398156948


## దక్షిణ కొరియా సరిహద్దును శాశ్వతంగా మూసేస్తాం



ఉత్తర కొరియా - దక్షిణ కొరియాల మధ్య శత్రుత్వం గురించి ప్రపంచానికి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు.

ప్యోగ్యాంగ్ : ఉత్తర కొరియా - దక్షిణ కొరియాల మధ్య శత్రుత్వం గురించి ప్రపంచానికి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. పచ్చగడ్డి వేస్తే భగ్గుమనేలా ఇరుదేశాల మిగతా 2లో

## ఇరాన్ అణు స్థావరాలపై దాడికి ఆదేశించండి

ఇజ్రాయెల్‌లో పెరుగుతున్న డిమాండ్లు



ఇరాన్- ఇజ్రాయెల్ మధ్య యుద్ధం నేపథ్యంలో పశ్చిమాసియాలో తీవ్ర ఉద్రిక్తతలు చోటుచేసుకున్నాయి.

ఇరాన్- ఇజ్రాయెల్ మధ్య యుద్ధం నేపథ్యంలో పశ్చిమాసియాలో తీవ్ర ఉద్రిక్తతలు చోటుచేసుకున్నాయి. ఇరాన్ దాడులకు ప్రతీకారంగా దాని అణుస్థావరాలను ధ్వంసం చేస్తుందా అనే ఆందోళన ప్రపంచవ్యాప్తంగా నెలకొంది. ఈ నేపథ్యంలో ఇరాన్ అణుస్థావరాలపై మిగతా 2లో

## ఫేసు టు ఫేస్ కూర్చుందాం రండి



- ప్రభుత్వం ఇన్ని పనులు చేస్తే జగన్‌కు కనిపించలేదా?
- వరద సహాయానికి సంబంధించి సాక్షి పత్రికలో వచ్చిన వార్తలపై హోంమంత్రి వంగలపూడి అనిత తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.
- వరద సహాయంపై సాక్షి పత్రికలో ఇష్టం వచ్చినట్లు వార్తలు రాస్తున్నారని మండిపడ్డారు.
- వరద సాయంపై చర్చకు రావాలంటూ వైసీపీకి హోంమంత్రి సవాల్ విసిరారు.

అమరావతి : వరద సహాయానికి సంబంధించి సాక్షి పత్రికలో వచ్చిన వార్తలపై హోంమంత్రి వంగలపూడి అనిత తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. వరద సహాయంపై సాక్షి పత్రికలో ఇష్టం వచ్చినట్లు వార్తలు రాస్తున్నారని మండిపడ్డారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. వరద సాయంపై చర్చకు రావాలంటూ వైసీపీకి హోంమంత్రి సవాల్ విసిరారు. సొంత పత్రికల్లో కాదు ఫేస్ టు ఫేస్ కూర్చుందామని ఛాలెంజ్ చేశారు. "వరద సాయంపై చర్చించడానికి మేం సిద్ధం.. వైసీపీ నుంచి చర్చకు ఎవరైనా వస్తారా..? ఎన్టీఆర్ జిల్లాలో రూ. 92 కోట్లు మాత్రమే ఆహారం కోసం ఖర్చు చేశాం. వరద సాయం కింద ఎన్టీఆర్ జిల్లాకు విడుదల చేసిందే రూ. 139 కోట్లు. అంతకు మించి అవినీతి జరిగిందని ఎలా చెబుతారు..?" అంటూ ప్రశ్నించారు.వరద సాయం అందించడమే కాకుండా.. బుడమేరు గండ్లను పూడ్చేలా మంత్రులకు బాధ్యతలు అప్పజెప్పారన్నారు. వరద సమయంలో దాదాపు పదిరోజుల పాటు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కలెక్టరేట్‌లో మకాం వేసి రాష్ట్రంలో ఉన్న వరద ప్రాంతాల్లో పరిస్థితి సమీక్షించారని.. అంతేకాకుండా వార్డులకు సీనియర్ ఐఏఎస్ అధికారులను నియమించారని తెలిపారు. ప్రతి చిన్న అంశాన్ని పట్టించుకున్న చంద్రబాబు లాంటి నాయకుడు ఎవరైనా ఉంటారా అని అడిగారు. ఖజానా ఖాళీ చేసేసి.. అవినీతి ఖజానా అంటారా అంటూ మండిపడ్డారు. ఖజానాలో సొమ్మును తన జమానాలోనే జగన్ జమ చేసేసుకున్నారు అంటూ విరుచుకుపడ్డారు. ఎగ్ పఫ్‌లకు జగన్ హయాంలో ఖర్చు పెట్టినట్టు కాదని.. కూటమి ప్రభుత్వంలో ప్రజల కోసమే ఖర్చు పెడతామని స్పష్టం చేశారు. గ్యాస్ స్టవ్వులు కూడా బాగు చేయించిన సీఎం ఎవరైనా ఉంటారా అని ప్రశ్నించారు.సీఎంగా ఉన్నప్పుడు జగన్ మిగతా 2లో

## హరియాణాలో 'హ్యాట్రిక్' విజయం..

# ఎన్డీయేకు శుభసూచికం

### దుర్గమ్మకు పట్టువస్త్రాలు సమర్పించిన సీఎం చంద్రబాబు





విజయవాడ: దసరా శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మూల నక్షత్రమైన నేడు సీఎం చంద్రబాబు ప్రభుత్వం తరపున కనకదుర్గ అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పిం చారు.అనంతరం ఆయన కుటుంబ సభ్యులతో కలిసి ఇంద్రకీలాద్రిపై ఉన్న కనకదుర్గమ్మను

- త్వరలోనే నదులను అనుసంధానం చేస్తాం: చంద్రబాబు
- కుటుంబ సమేతంగా బెజవాడ కనకదుర్గమ్మ తల్లిని దర్శించుకున్న మంత్రి నారా లోకేశ్
- సరస్వతీదేవి అలంకారంలోని అమ్మవారిని దర్శించుకున్న నారా కుటుంబం
- వేదాశీర్వచనాలు అందించిన పండితులు
- అమ్మవారి ఆశీస్సులతో ప్రజలు సంతోషంగా ఉండాలని ప్రార్థించిన మంత్రి

దర్శించుకున్నారు. ఆయన వెంట ఆయన సతీమణి భువనేశ్వరి కుమారుడు, మంత్రి నారా లోకేశ్, కోడలు బ్రాహ్మణి, మనవడు దేవాంశ్ ఉన్నారు. మిగతా 2లో

## సమాజంలో కాంగ్రెస్ విషబీజాలు నాటుతోంది



ప్రధాని నరేంద్ర మోదీ కాంగ్రెస్ పార్టీపై విమర్శలు గుప్పించారు. సమాజంలో కాంగ్రెస్ విష బీజాలు నాటుతూ..హిందువులను విభజించాలని చూస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

ముస్లింలను కేవలం ఓటు బ్యాంకు కోసమే వాడుకుంటున్నారని దుయ్యబట్టారు.

ముంబయి: ప్రధాని నరేంద్ర మోదీ కాంగ్రెస్ పార్టీపై విమర్శలు గుప్పించారు. సమాజంలో కాంగ్రెస్ విష బీజాలు నాటుతూ..హిందువులను విభజించాలని చూస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు.ముస్లింలను కేవలం ఓటు బ్యాంకు కోసమే మిగతా 2లో

### ప్రతిపక్షం ఎన్ని కుటిల ప్రయత్నాలు చేసినా..

## డీఎస్సీ ప్రక్రియ ఆగలేదు



- కొలువుల కోసమే ప్రత్యేక తెలంగాణ ఏర్పాటు పోరాటం జరిగిందన్న డిప్యూటీ సీఎం
- గత పదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఉద్యోగాల భర్తీకి చర్యలు తీసుకోలేదని విమర్శ
- మా ప్రభుత్వం రాగానే టీచర్లకు పదోన్నతులు, బదిలీలు పూర్తి చేశామని వెల్లడి
- ఇంతకంటే ఆనందం మాకు మరొకటి లేదు

హైదరాబాద్: కొలువుల కోసమే ప్రత్యేక తెలంగాణ పోరాటం జరిగిందని.. అయినా, గత ప్రభుత్వం ఉద్యోగాల భర్తీపై ఎలాంటి చర్య తీసుకోలేదని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క విమర్శించారు.దశాబ్ద కాలం డీఎస్సీ గురించి ఆలోచన చేయలేదని ఆక్షేపించారు. పేదలకు నాణ్యమైన విద్య అందించాలనే తపనతోనే టీచర్ పోస్టులు భర్తీ చేసినట్లు తెలిపారు. పాఠశాలల్లో మౌలిక వసతులు మెరుగుపరిచేందుకు ప్రత్యేక చొరవ తీసుకున్నామన్నారు. ప్రతిపక్షం డీఎస్సీపై ఎన్ని కుటిల ప్రయత్నాలు చేసినా, ఆటంకాలు సృష్టించినా మిగతా 2లో

### మీ సలహాలు

## రాష్ట్రాభివృద్ధికి అవసరం

- కాలుష్య నివారణకు ప్రణాళికలు అవసరమని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తెలిపారు.
- ఏ పనైనా క్షేత్ర స్థాయిలో పర్యవేక్షణ ముఖ్యమన్నారు.
- నిపుణులు, అనుభవజ్ఞుల సలహాలు రాష్ట్రాభివృద్ధికి అవసరం
- కాలుష్య నివారణలో భాగస్వాములు కండిపర్యవరణ పరి రక్షణకు సూచనలివ్వండి
- నిపుణులకు పవన్ కల్యాణ్ పిలుపు



విజయవాడ: కాలుష్య నివారణకు ప్రణాళికలు అవసరమని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తెలిపారు.ఏ పనైనా క్షేత్ర స్థాయిలో పర్యవేక్షణ ముఖ్యమన్నారు. పర్యావరణం బాగుండాలని కోరుకునే వాళ్లలో తానూ ఒకరినని తెలిపారు. పర్యావరణ హితం అనేది పరిశ్రమల బాధ్యత కావాలి. అభివృద్ధిలో మిగతా 2లో

### జగన్ పాలనలో వెలువడిన చీకటి జీవోలుకాదు కూటమి ప్రభుత్వానివి



- జగన్ ఇకనైనా తప్పుడు ప్రచారాలు మానుకో
- ఇకనైనా జగన్ తప్పుడు ప్రచారాలు మానుకోవాలని మంత్రి నారా లోకేశ్ తెలిపారు.
- ఈమేరకు ఆయన 'ఎక్స్'లో పోస్టు చేశారు. 'వరద బాధితులకు ఇస్తామన్న రూ.కోటిలో ఒక్క రూపాయి ఇప్పటికీ ఇవ్వలేదు ఫేక్ జగన్.
- ఒక వాటర్ ప్యాకెట్, ఒక బిస్కెట్ ప్యాకెట్ కూడా పంపిణీ చేయని ఆయన.. వరద సహాయక చర్యలపై విషం కక్కుతున్నారు.

అమరావతి: ఇకనైనా జగన్ తప్పుడు ప్రచారాలు మానుకోవాలని మంత్రి నారా లోకేశ్ తెలిపారు. ఈమేరకు ఆయన 'ఎక్స్'లో పోస్టు చేశారు. 'వరద బాధితులకు ఇస్తామన్న రూ.కోటిలో ఒక్క రూపాయి ఇప్పటికీ ఇవ్వలేదు ఫేక్ జగన్.ఒక వాటర్ ప్యాకెట్, ఒక బిస్కెట్ ప్యాకెట్ కూడా పంపిణీ చేయని ఆయన.. వరద సహాయక చర్యలపై విషం కక్కుతున్నారు. వరద ప్రాంతాల్లో కొవ్వొత్తులు, అగ్గిపెట్టెలకు మిగతా 2లో

### హర్యానాలో బీజేపీ గెలుపుపై

## స్పందించిన రాహుల్ గాంధీ



- హర్యానా ఫలితాలపై విశ్లేషణ చేపట్టినట్లు రాహుల్ వెల్లడి
- చాలా అసెంబ్లీ నియోజకవర్గాల నుంచి ఫిర్యాదులు వస్తున్నాయని వ్యాఖ్య

హర్యానాలో బీజేపీ విజయం సాధించడంపై కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ స్పందించారు. ఎగ్జిట్ పోల్స్ అంచనాలు తలకిందులయ్యాయి. మిగతా 2లో

## దేశ చరిత్రలోనే ఇది తొలిసారి

- ఏపీలోని ఎన్డీయే సర్కార్ పైన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల
- తనదైన శైలిలో వ్యాఖ్యలు చేశారు. చంద్రబాబు సర్కార్ అధికారంలోకి వచ్చిన నాటి నుండి ఇచ్చిన హామీలను విస్మరిస్తున్న తీరుపైన టార్గెట్ చేస్తున్నారు.



ఏపీలోని ఎన్డీయే సర్కార్ పైన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తనదైన శైలిలో వ్యాఖ్యలు చేశారు. చంద్రబాబు సర్కార్ అధికారంలోకి వచ్చిన నాటి నుండి ఇచ్చిన హామీలను విస్మరిస్తున్న తీరుపైన టార్గెట్ చేస్తున్నారు.తాజాగా నిరుద్యోగుల సమస్యపైన చంద్రబాబు సర్కార్ ను మిగతా 2లో

## జగన్ పాలనలో వెలువడిన చీకటి జీవోలుకాదు కూటమి ప్రభుత్వానివి

మొదటి పేజి తరువాయి

రూ.23 కోట్లు అంటూ ఫేక్ ప్రచారం చేయిస్తున్నారు. వీటికి ఖర్చు రూ.23 లక్షలు కూడా కాలేదు.జగన్ పాలనలో వెలువడిన చీకటి జీవోలు, చీకటి లెక్కలు కాదు కూటమి ప్రభుత్వానివి. మా ప్రభుత్వం లెక్కలు అన్నీ పారదర్శకంగా ఉన్నాయి. ఇందుకు సంబంధించి 'ఎక్స్'లో పోస్టు పెట్టాం. చదువు వస్తే చదువుకో.. కళ్లుంటే చూడు. తాడేపల్లి ప్యాలెస్ కలుగులో దాక్కుని ఎగ్ పఫ్‌ల పేరుతో జగన్ ప్రజాధనం రూ.కోట్లు మెక్కారు. ఫేక్ జగన్ ఇకనైనా నీ ఫేక్ ప్రచారాలు ఆపు' అని లోకేశ్ విమర్శించారు.జగన్ ఇకనైనా తప్పుడు ప్రచారాలు మానుకోవాలని మంత్రి నారా లోకేశ్ తెలిపారు. ఈమేరకు ఆయన 'ఎక్స్'లో పోస్టు చేశారు. "వరద బాధితులకు ఇస్తామన్న రూ.కోటిలో ఒక్క రూపాయి ఇప్పటికీ ఇవ్వలేదు ఫేక్ జగన్.ఒక వాటర్ ప్యాకెట్, ఒక బిస్కెట్ ప్యాకెట్ కూడా పంపిణీ చేయని ఆయన.. వరద సహాయక చర్యలపై విషం కక్కుతున్నారు. వరద ప్రాంతాల్లో కొవ్వొత్తులు, అగ్గిపెట్టెలకు రూ.23 కోట్లు అంటూ ఫేక్ ప్రచారం చేయిస్తున్నారు. వీటికి ఖర్చు రూ.23 లక్షలు కూడా కాలేదు.జగన్ పాలనలో వెలువడిన చీకటి జీవోలు, చీకటి లెక్కలు కాదు కూటమి ప్రభుత్వానివి. మా ప్రభుత్వం లెక్కలు అన్నీ పారదర్శకంగా ఉన్నాయి. ఇందుకు సంబంధించి 'ఎక్స్'లో పోస్టు పెట్టాం. చదువు వస్తే చదువుకో.. కళ్లుంటే చూడు. తాడేపల్లి ప్యాలెస్ కలుగులో దాక్కుని ఎగ్ పఫ్‌ల పేరుతో జగన్ ప్రజాధనం రూ.కోట్లు మెక్కారు. ఫేక్ జగన్ ఇకనైనా నీ ఫేక్ ప్రచారాలు ఆపు" అని లోకేశ్ విమర్శించారు.

## దేశ చరిత్రలోనే ఇది తొలిసారి

మొదటి పేజి తరువాయి

ప్రశ్నించిన వైఎస్ షర్మిల నిరుద్యోగుల సమస్యలను ప్రభుత్వం గాలికి వదిలేసిందని మండిపడ్డారు. %పై కూటమి సర్కారు నిర్లక్ష్యం వహిస్తోందన్నారు.నిరుద్యోగుల జీవితాలతో ప్రభుత్వ చెలగాటంనిరుద్యోగుల జీవితాలతో చెలగాటం ఆడుతుందని మండిపడ్డారు. ఒక రాజ్యాంగబద్ధ సంస్థకు నాలుగు నెలలుగా చైర్మన్ లేకపోవడం సిగ్గుచేటు అంటూ వైఎస్ షర్మిల టార్గెట్ చేశారు. దేశ చరిత్రలో ఇది తొలిసారి అని ఏపీపీఎస్సీకి నాలుగు నెలలుగా చైర్మన్ లేకపోవటం దారుణమని ఆమె అభిప్రాయం వ్యక్తం చేశారు. మీ ప్రక్షాళన రాజకీయాలకు నిరుద్యోగులను బలి చేస్తున్నారన్నారు.చైర్మన్ లేక నోటిఫికేషన్లు లేవుశ్వేతపత్రాల మీద పెట్టిన శ్రద్ధ..కమీషన్ బలోపేతంపై పెట్టలేదని మండిపడ్డారు. . చైర్మన్ నియామకం జరగక కొత్త నోటిఫికేషన్లు లేవన్నారు. నోటిఫికేషన్ లు విడుదలైన వాటికి పరీక్షల నిర్వహణ లేదని మండిపడ్డారు. వాయిదా వేసిన గ్రూప్ 1, గ్రూప్ 2, లాంటి పరీక్షలను మళ్ళీ ఎప్పుడు పెడతారో తెలియదని పేర్కొన్న వైఎస్ షర్మిల ప్రభుత్వ పట్టింపు లేని వైఖరిని తప్పుబట్టారు.21 పరీక్షలు పెండింగ్ పడ్డాయంటే చిత్తశుద్ధి అర్థం అవుతుంది%ూూరాజ% పరిధిలో 21 పరీక్షలు పెండింగ్ పడ్డాయంటే ఈ ప్రభుత్వానికి నిరుద్యోగుల పట్ల ఎంత చిత్తశుద్ధి ఉందో అర్థం అవుతుందన్నారు. రాష్ట్రంలోని నిరుద్యోగుల పక్షాన ముఖ్యమంత్రి చంద్రబాబును డిమాండ్ చేస్తున్నామని పేర్కొన్న వైఎస్ షర్మిల తక్షణం %ూూరాజ% చైర్మన్ ను నియమించాలన్నారు.నిరుద్యోగుల కోసం చంద్రబాబుకు వైఎస్ షర్మిల డిమాండ్లుఅనంతరం వాయిదా వేసిన పరీక్షలను నిర్వహించాలని, త్వరిత గతిన పోస్టులను భర్తీ చెయ్యాలని అన్నారు. అంతేకాదు విడుదలైన నోటిఫికేషన్లకు షెడ్యూల్ ప్రకటన చేయించండని డిమాండ్ చేశారు. ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉండి, కమీషన్ భర్తీ చేయాల్సిన ఒక లక్ష పోస్టులకు కొత్తగా అనుమతి ఇవ్వాలని కూడా వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు. ఆందోళనలో ఉన్న నిరుద్యోగులకు న్యాయం జరిగేలా చూడాలని వైఎస్ షర్మిల కాంగ్రెస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నామన్నారు.

## హర్యానాలో బీజేపీ గెలుపుపై స్పందించిన రాహుల్ గాంధీ

మొదటి పేజి తరువాయి

హర్యానాలో ఊహించని ఫలితాలు వచ్చాయని... ఈ ఫలితాలపై విశ్లేషణ చేపట్టినట్లు చెప్పారు. చాలా అసెంబ్లీ నియోజకవర్గాల నుంచి ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. ఆ ఫిర్యాదులను విశ్లేషించి ఎన్నికల కమిషన్ దృష్టికి తీసుకువెళ్తామన్నారు. హర్యానాలో పార్టీ కోసం పని చేసిన ప్రతి ఒక్కరికీ ఆయన ధన్యవాదాలు తెలిపారు.ప్రజల హక్కులు, సామాజిక, ఆర్థిక న్యాయం, నిజం కోసం తమ పోరాటం కొనసాగుతుందన్నారు. ప్రజాగళాన్ని వినిపిస్తూనే ఉంటామని పేర్కొన్నారు. కూటమిని గెలిపించిన జమ్మూకశ్మీర్ ప్రజలకు ఆయన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ గెలుపు రాజ్యాంగం సాధించిన విజయం అన్నారు.హర్యానాలో బీజేపీ వరుసగా మూడోసారి అద్భుత విజయాన్ని సాధించింది. 90 సీట్లకు గాను 48 చోట్ల బీజేపీ గెలిచింది. కాంగ్రెస్ 37 సీట్లకు పరిమితమైంది. నిన్న ఉదయం కౌంటింగ్ ప్రారంభమైనప్పుడు రెండు పార్టీల మధ్య హోరాహోరీ కనిపించింది. ఆ తర్వాత క్రమంగా కాంగ్రెస్ వెనుకబడింది. బీజేపీ గెలిచిన పలుచోట్ల మెజార్టీ తక్కువగా ఉంది. దీంతో కాంగ్రెస్ నేతలు ఫలితాలపై అనుమానాలు వ్యక్తం చేశారు.

## సమాజంలో కాంగ్రెస్ విషబీజాలు నాటుతోంది

వాడుకుంటున్నారని దుయ్యబట్టారు. హరియాణా ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ(భాజపా) విజయాన్ని ప్రస్తావిస్తూ, అక్కడ కాంగ్రెస్ చేసిన కుట్రలన్నీ విఫలమయ్యాయని అన్నారు. మహారాష్ట్రలో రూ.7,600 కోట్ల విలువైన వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రధాని శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ప్రజలనుద్దేశించి మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు.హరియాణా ఎన్నికల్లో భాజపా చారిత్రాత్మక విజయం దేశ ప్రజల ఆలోచనను తెలియజేస్తోందని అన్నారు. రాష్ట్రంలో ఉన్న ఆదివాసీలు, ఇతర వెనుకబడిన తరగతులు(ఓబీసీలు), దళితులు భాజపాకు అండగా నిలిచారని పేర్కొన్నారు. "కాంగ్రెస్ తమ రిజర్వేషన్లను లాక్కొని తమను ఓటు బ్యాంకుగా వాడుకుంటోందని దళితులు గ్రహించారు. దేశంలోని రైతులను కూడా కాంగ్రెస్ తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేసింది. కానీ, తమకు కనీస మద్దతు ధర(ఎంఎస్‌పీ) ఎవరు ఇచ్చారో హరియాణా రైతులకు తెలుసు కాబట్టే వారు భాజపాను గెలిపించారు. ప్రజలు కాంగ్రెస్‌కు సరైన గుణపాఠం చెప్పారు" అని మోదీ అన్నారు.హరియాణాలో కాంగ్రెస్ అధికారంలోకి రావాలనే ఉద్దేశంతో ప్రజల్లో తమను తప్పుగా చూపించడానికి ఎన్నో కథనాలు రచించి.. ద్వేషపూరిత రాజకీయాలకు పాల్పడిందని ఆరోపించారు. సమాజాన్ని నాశనం చేయడానికి పూనుకున్న ఈ శక్తులన్నింటికీ రాబోయే ఎన్నికల్లో మహారాష్ట్ర ప్రజలు తగిన సమాధానం ఇస్తారని భావిస్తున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే ప్రజలు భాజపా-మహాయుతి ప్రభుత్వానికి ఓటు వేయాలని కోరారు.కాంగ్రెస్ మండిపాటు..ప్రధాని నరేంద్ర మోదీ వ్యాఖ్యలను కాంగ్రెస్ నేత పవన్ ఖేడా ఖండించారు. ప్రధాని రాజకీయ ప్రసంగాల కోసం ప్రభుత్వ కార్యక్రమాలను ఎందుకు ఉపయోగించుకుంటున్నారని ప్రశ్నించారు. ఇలాంటి ప్రసంగాల కోసం ప్రజల డబ్బును దుర్వినియోగం చేయకుండా భాజపా సొంత సొమ్ముతో వేదికలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.

## దక్షిణ కొరియా సరిహద్దును శాశ్వతంగా మూసేస్తాం

మధ్య వైరం కొనసాగుతోంది.ఈ క్రమంలోనే ఉత్తర కొరియా ఓ కీలక నిర్ణయం తీసుకుంది. దక్షిణ కొరియా సరిహద్దును శాశ్వతంగా మూసేయనున్నట్లు ప్రకటించింది. ఈ మేరకు స్థానిక మీడియా కథనాలను ప్రచురించింది.దక్షిణ కొరియాతో తమకున్న సియోల్ సరిహద్దును పూర్తిగా మూసివేసేందుకు నిర్ణయించామని.. ఆ దిశగా చర్యలు కొనసాగుతున్నట్లు ఉత్తర కొరియా సైన్యం వెల్లడించింది. అకస్మాత్తుగా సంఘర్షణ తలెత్తకుండా యూఎస్ మిలటరీకి ముందే సమాచారం ఇచ్చామని పేర్కొంది. రెండు కొరియాల మధ్య ఉన్న రోడ్లు, రైల్వే మార్గాలను మూసేస్తున్నట్లు ప్యోగ్యాంగ్ ఓ ప్రకటలో పేర్కొంది. ఈ చర్యను 'ప్రధాన సైనిక చర్య'గా నార్త్ కొరియా అభివర్ణిస్తోంది.అయితే.. 1991లో ఉత్తర- దక్షిణకొరియా దేశాల మధ్య జరిగిన ఓ కీలక ఒప్పందాన్ని కిమ్ రాజ్యం రద్దు చేసుకోవాలని భావించింది. అంతేకాక, దక్షిణ కొరియాను తమ శత్రుదేశంగా ప్రకటించాలని నిర్ణయించింది. పార్లమెంటరీ సమావేశాల్లో ఈ విషయాలన్నీ అధికారికంగా ప్రకటించాల్సిఉంది. కానీ, సమావేశాలు మంగళవారంతో ముగిసినప్పటికీ.. దీనిపై ఎలాంటి సమాచారం లేదు. ఉత్తర కొరియా ఎలాంటి నిర్ణయం తీసుకుందనే విషయంపై స్పష్టత లేదు. ఈ క్రమంలోనే దక్షిణ కొరియా సరిహద్దును పూర్తిగా మూసేందుకు సన్నాహాలు చేస్తోందని ఆ దేశ సైన్యం తాజాగా వెల్లడించింది.రోడ్డు, రైలు మార్గాలను నిలిపివేసి బలమైన రక్షణ నిర్మాణాలతో తమ ప్రాంతాలను



మరింత పటిష్టం చేసుకోనున్నట్లు తెలిపింది. ఈ ఏడాది జూన్‌లో సరిహద్దును పటిష్టం చేసే పనిలో ఉన్న ఉత్తర కొరియా సైనికులు కొందరు పేలుళ్ల కారణంగా మరణించారు. అదే నెలలో రెండు కొరియాలను కలిపే రైల్వే లైన్లలోని భాగాలను ఉత్తర కొరియా కూల్చివేస్తోందన్న సంకేతాలను గుర్తించినట్లు సియోల్ గూఢచారి సంస్థ తెలిపింది. తమ శత్రు దేశంతో ఉన్న సరిహద్దును పూర్తిగా మూసేసి.. రాకపోకలను నివారించేందుకు ఉత్తర కొరియా చర్యలు చేపడుతున్నట్లు తెలుస్తోంది

## ఇరాన్ అణు స్థావరాలపై దాడికి ఆదేశించండి

దాడికి ఆదేశాలు ఇవ్వాలని అధికార పార్టీ నాయకుడు లికుద్ ఎమ్‌కే మోష్ సాద ప్రధాని బెంజమిన్ నెతన్యాహుని కోరినట్లు తెలుస్తోంది. ఈ మేరకు అక్కడి మీడియా కథనాలు ఉటంకిస్తున్నాయి.'ప్రధానమంత్రి నెతన్యాహు ఇజ్రాయెల్‌కు ఏది మంచిదో అది చేయాలని నేను భావిస్తున్నా. ప్రత్యేకమైన చారిత్రాత్మక అవకాశాన్ని కలిగిఉన్నాం. అణుస్థావరాలపై దాడి చేయమని ఆయన ఆదేశించడమే ఆలస్యం. ఇటీవల ఇరాన్ బాలిస్టిక్ క్షిపణులతో కాకుండా అణుబాంబులను ఉపయోగించి దాడులు చేసుంటే మా పౌరుల పరిస్థితి ఏంటి. వాళ్లు ఏం చేసేవారు? ఇరాన్ అణుస్థావరాలపై దాడులు సాధ్యమేనని నేను భావిస్తున్నా. ఈ చర్యలకు ఆదేశాలు ఇచ్చేముందు యూఎస్‌తో సంప్రదింపులు జరపాలని కోరుకుంటున్నా' అని సాద

# హరియాణాలో 'హ్యాట్రిక్' విజయం.. ఎన్డీయేకు శుభసూచికం



చంద్రబాబు దంపతులు పట్టు వస్త్రాలను సమర్పించారు. సరస్వతీ దేవి అలంకరణలో ఉన్న అమ్మవారిని దర్శించుకున్నారు.హరియాణాలో భాజపా హ్యాట్రిక్ విజయం ఎన్డీయేకు శుభసూచికమని తెదేపా అధినేత, ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. ప్రధాని మోదీపై నమ్మకం ఉంచిన ప్రజలు..సుస్థిరత, అభివృద్ధికే ఓటేశారన్నారు. అటు జమ్మూకశ్మీర్‌లోనూ బలమైన పార్టీగా భాజపా ఎదిగిందన్నారు. భాజపాకు ఓట్ల శాతం బాగా పెరిగిందని చెప్పారు. మంచి పనులు చేసే ప్రభుత్వాలను ప్రజలు ఆదరిస్తారని చెప్పారు. మహారాష్ట్ర, ఝూర?ండ్‌లోనూ ఎన్డీయేకు మంచి ఫలితాలు వస్తాయని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన విజయవాడలో మీడియాతో మాట్లాడారు.

అంతకుముందు ఆలయం వద్ద సీఎంకు ఆలయ అధికారులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం చంద్రబాబు కుటుంబ సభ్యులకు వేద పండితులు ఆశీర్వచనం అందజేశారు.. ఆ తర్వాత ఆలయ అధికారులు తీర్థ ప్రసాదాలు అందజేశారు..విజయదశమి శుభాకాంక్షలఏపీ ప్రజలకు ముఖ్యమంత్రి చంద్రబాబు విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. కనకదుర్గమ్మ అమ్మవారిని దర్శించుకున్న అనంతరం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ%ొ% అమ్మవారి జన్మనక్షత్రమైన ఈరోజున ఆమెను దర్శించుకోవడాన్ని అదృష్టంగా భావిస్తున్నానని చెప్పారు. తిరుమల తర్వాత రెండో అతి పెద్ద దేవాలయం విజయవాడ దుర్గగుడి అని అన్నారు.దేవాలయాల పవిత్రతను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని చంద్రబాబు చెప్పారు. దుర్గ గుడిలో ఈసారి ఉత్సవ కమిటీని కాకుండా%ొ% సేవా కమిటీని వేశామని తెలిపారు. ఈరోజు మధ్యాహ్నం 3 గంటల వరకు 67,931 మంది భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారని చెప్పారు. త్వరలోనే నదుల అనుసంధానం ఉంటుందని తెలిపారు. ఈ పనులన్నీ త్వరలోనే పూర్తికావాలని అమ్మవారిని కోరుకున్నానని చెప్పారు.మరోవైపు, దుర్గమ్మ ఆలయానికి చేరుకున్న ముఖ్యమంత్రికి ఆలయ అర్చకులు, దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ఆలయ చిన్నరాజగోపురం వద్ద ముఖ్యమంత్రి తలకు అర్చకులు పరివేష్టం చుట్టారు. ఆ తర్వాత మేళతాళాల మధ్య అమ్మవారికి

### జమిలికి జైకొడదాం..

జమిలి ఎన్నికలకు దేశమంతా సంపూర్ణ మద్దతు తెలపాల్సిన అవసరం ఉందని సీఎం చంద్రబాబు తెలిపారు. దేశంలో సుస్థిర పాలన ఉంటే అభివృద్ధి వేగవంతమవుతుందన్నారు. రాష్ట్రానికి అతిపెద్ద అరిష్టం జగన్ అని దుయ్యబట్టారు. విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను ఎట్టిపరిస్థితుల్లో ప్రైవేటుపరంకాకుండా అడ్డుకుంటామని స్పష్టంచేశారు. "ఏటా ఏదో ఒక రాష్ట్రంలో ఎన్నికలు రావడం వల్ల అభివృద్ధికి ఆటంకం ఏర్పడుతుంది. పార్లమెంటు, అసెంబ్లీ, స్థానిక సంస్థలకు ఒకేసారి ఎన్నికలు నిర్వహిస్తే బాగుంటుంది. అన్నింటికీ ఒకేసారి ఎన్నికలు జరిగితే అభివృద్ధిపై దృష్టిసారించవచ్చు. ఇతర దేశాల్లో వృద్ధుల సమస్య పెరుగుతోంది. యువత.. మన దేశానికి గొప్ప బలం. విధ్వంసకర పాలన వల్ల రాష్ట్రం ఎలా ధ్వంసమైందో గత ఐదేళ్లలో చూశాం. సుపరిపాలన వల్ల వచ్చే లాభాలను ప్రజలు చూశారు గనకే హరియాణాలో మూడోసారి భాజపా అధికారంలోకి వచ్చింది. భాజపా అగ్రనాయకత్వం పనిచేసే విధానం వల్ల హరియాణాలో గెలిచారు" అన్నారు.దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా విజయవాడ ఇంద్రకీలాద్రిపై కొలువై ఉన్న కనకదుర్గ తల్లిని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఏడో రోజు మూలా నక్షత్ర శుభముహూర్తాన సరస్వతీదేవి అలంకారంలోని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. వేదపండితులు వారికి ఆశీర్వచనాలు అందించారు. అనంతరం ప్రత్యేక జ్ఞాపికను, తీర్థప్రసాదాలను అందించారు.అమ్మవారి ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలు ఆయురారోగ్యాలతో, సిరిసంపదలు, సుఖసంతోషాలతో ఉండాలని ఈ సందర్భంగా మంత్రి కాంక్షించారు. అంతకుముందు ఆలయానికి చేరుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దంపతులు, మంత్రి నారా లోకేశ్, సతీమణి బ్రాహ్మణి, కుమారుడు దేవాన్ష్‌కు ఆలయ అధికారులు, వేద పండితులు ఘనస్వాగతం పలికారు. చంద్రబాబు నాయుడు కుటుంబ సభ్యుల రాకతో ఆలయ పరిసరాల్లో సందడి వాతావరణం నెలకొంది.ఏపీ ప్రజలకు ముఖ్యమంత్రి చంద్రబాబు విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. ఈరోజు ఆయన కుటుంబ సమేతంగా విజయవాడ కనకదుర్గమ్మ అమ్మవారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అమ్మవారి జన్మనక్షత్రమైన ఈరోజున ఆమెను దర్శించుకోవడాన్ని అదృష్టంగా భావిస్తున్నానని చెప్పారు. తిరుమల తర్వాత రెండో అతి పెద్ద దేవాలయం విజయవాడ దుర్గగుడి అని అన్నారు. దేవాలయాల పవిత్రతను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని చంద్రబాబు చెప్పారు. దుర్గ గుడిలో ఈసారి ఉత్సవ కమిటీని కాకుండా... సేవా కమిటీని వేశామని తెలిపారు. ఈరోజు మధ్యాహ్నం 3 గంటల వరకు 67,931 మంది భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారని చెప్పారు. త్వరలోనే నదుల అనుసంధానం ఉంటుందని తెలిపారు. ఈ పనులన్నీ త్వరలోనే పూర్తికావాలని అమ్మవారిని కోరుకున్నానని చెప్పారు. మరోవైపు, దుర్గమ్మ ఆలయానికి చేరుకున్న ముఖ్యమంత్రికి ఆలయ అర్చకులు, దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ఆలయ చిన్నరాజగోపురం వద్ద ముఖ్యమంత్రి తలకు అర్చకులు పరివేష్టం చుట్టారు. ఆ తర్వాత మేళతాళాల మధ్య అమ్మవారికి చంద్రబాబు దంపతులు పట్టు వస్త్రాలను సమర్పించారు. సరస్వతీ దేవి అలంకరణలో ఉన్న అమ్మవారిని దర్శించుకున్నారు.హర్యానా 2024 అసెంబ్లీ ఎన్నికల్లో ఎవరూ ఉహించని విధంగా అధికార బీజేపీ మూడో సారి విజయకేతనం ఎగురవేసింది. ప్రజల్లో వ్యతిరేకత ఉన్నప్పటికి గతంలో కంటే 8 స్థానాలను అధికంగా గెలుచుకొని రాజకీయ విశ్లేకులతో పాటు, సర్వే సంస్థలను షాక్ కు గురి చేసింది.రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా వరుసగా మూడోసారి విజయం సాధించిన బీజేపీ ప్రభుత్వ ఏర్పాటుకు సిద్ధం అవుతుంది. కాగా హర్యానాలో చారిత్రాత్మక ఎన్నికల్లో విజయంపై సీఎం చంద్రబాబు నాయుడు స్పందించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. "హర్యానాలో బీజేపీ చారిత్రాత్మక విజయం సాధించి, జమ్మూకశ్మీర్‌లో మంచి పనితీరు కనబరిచినందుకు ప్రధాని నరేంద్ర మోడీకి అభినందనలు తెలుపుతున్నాను.విశ్వసనీయత కలిగిన నాయకుడు మంచి పనితీరు కనబరిచినప్పుడల్లా ప్రజలు ఆదరిస్తారనడానికి ఇదే ఉదాహరణ. జమ్మూ కాశ్మీర్‌లో కూడా, ప్రభుత్వంలో స్థిరత్వం ఏర్పడినప్పుడల్లా అభివృద్ధి చెందుతుంది. అది సంపద సృష్టి ద్వారా మాత్రమే అన్ని సమస్యలు తొలగుతాయి. ఇదే మేము %చీణూ% తరపున ప్రధాని మోడీ విధానాలకు మద్దతు ఇస్తున్నామని సీఎం చంద్రబాబు నాయుడు చెప్పుకొచ్చారు.

# మీ సలహాలు రాష్ట్రాభివృద్ధికి అవసరం

భాగమయ్యే పరిశ్రమలు భావి తరాలకు చక్కటి పర్యావరణం అందించడం కూడా తమ బాధ్యతగా గుర్తించాలని తెలిపారు. యువతకు ఉపాధి అవకాశాలు కావాలి.. అభివృద్ధి అవసరం అయిన నేటి తరుణంలో పరిశ్రమలను ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అదే సమయంలో సాధ్యమైనంతగా కాలుష్య రహిత పరిశ్రమలను ప్రోత్సహించడానికి ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని చెప్పారు.విజయవాడలోని ఓ హోటల్ లో బుధవారం కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో ఎన్జీవోలు, నిపుణులు, ఇతర శాఖల అధికారులతో నిర్వహించిన వర్క్ షాపును పవన్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "భావి తరాలకు భవిష్యత్తు లేకుండా చేసే అభివృద్ధి సరికాదు. కాలుష్య నియంత్రణ మండలి అనగానే పరిశ్రమలకు వ్యతిరేకం అనే భావన సరికాదు. ప్రస్తుత పరిస్థితుల్లో పర్యావరణాన్ని కాపాడుకోవడం, అభివృద్ధిపథంలో ముందుకు సాగడం అనేవి రెండూ కీలకమైనవే. దీనికి తగిన మార్గాలను అన్వేషించాల్సిన అవసరం ఉంది. నిపుణులు దీనిపై దృష్టి పెట్టాలి. విశాఖపట్నంలో కాలుష్యం విషయంలో కాని, ఇతర ప్రాంతాల్లో తీవ్రమవుతున్న కాలుష్యం విషయంలో శాశ్వతమైన పరిష్కారం, అందరూ ఆమోదించేలా విధానం తీసుకురావల్సిన అవసరం ఉంది అని పేర్కొన్నారు.పరిశ్రమల్లో కాలుష్యంతోపాటు ప్రమాదాలు ఈ మధ్య కాలంలో ఎక్కువవుతున్నాయి. వీటి నివారణకు ఓ మార్గం చూపాలి. 974 కిలోమీటర్ల కోస్టల్ కారిడార్ ఉంది. దానిని అభివృద్ధి చేయాలి. పర్యావరణ సమతౌల్యం దెబ్బ తినకుండా పరిశ్రమల ఏర్పాటు కావాలి. భవిష్యత్ తరాల కోసం.. మనమంతా ఇప్పటి నుంచే ఆలోచన చేయాలి. జల, వాయు కాలుష్యాలను నియంత్రించడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి. వేగవంతమైన అభివృద్ధి కోసం ప్రభుత్వం తపిస్తున్న సమయంలో కాలుష్య రహిత పరిశ్రమలు, వాటి విధివిధానాల రూపకల్పనకు నిపుణులు, మేధావులు విలువైన సూచనలు అందించాలి. వారి సూచనలు సమాజానికి ఎంతో ప్రయోజనం చేకూరుస్తాయి. పర్యావరణం మేలు గురించి ఎన్జీవోలు చేస్తున్న కృషి అభినందనీయం. వారి సేవలను కాలుష్య నియంత్రణ మండలి ఉపయోగించుకుంటుంది. ఈ వర్క్‌షాపు ద్వారా పరిశ్రమల ఏర్పాటు, పర్యావరణ పరిరక్షణ రెండు అంశాలపై వేసే అడుగులపై అందరికీ స్పష్టత వస్తుంది. ఈ ఐదేళ్ల కాలంలో ఎంతవరకు కాలుష్యాన్ని నియంత్రించాలనే అంశంపై ఆలోచన చేస్తున్నాం. పర్యావరణ పరిరక్షణకు అందరూ సమష్టిగా పని చేయాలి" అన్నారు.ఈ కార్యక్రమంలో కాలుష్య నియంత్రణ మండలి ఛైర్మన్ పి.కృష్ణయ్య, ఏపీఐఐసీ డైరెక్టర్ చెరుకూరి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.ప్రతి ఒక్కరూ బాధ్యతగా లబడాల్సిన అవసరం ఉందని చెప్పారు. పర్యావరణ పరిరక్షణకు అందరి సలహాలు, సూచనలు అవసరమని పేర్కొన్నారు. కాలుష్య నివారణకు ప్రణాళికలు అవసరమని పవన్ తెలిపారు. ఈ విషయంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా నిలబడాల్సిన అవసరం ఉందన్నారు సరైన నిర్ణయంతోనే మంచి ఫలితాలు సాధ్యమని పవన్ పేర్కొన్నారు?????."నిపుణులు, అనుభవజ్ఞుల సలహాలు రాష్ట్రాభివృద్ధికి అవసరం. మేం చెప్పడానికి కాదు.. వినేందుకే సిద్ధంగా ఉన్నాం. ఒక్కోసారి భవిష్యత్తు ఎలా ఉంటుందా అని భయమేస్తోంది. కాలుష్యం పెరుగుతోంది" అని పవన్ కల్యాణ్ తెలిపారు.కాలుష్య నివారణకు ప్రణాళికలు అవసరమని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తెలిపారు. పర్యావరణ కాలుష్యాన్ని తగ్గించే అంశంపై విజయవాడలో నిర్వహించిన సదస్సులో ఆయన మాట్లాడారు.ఏ పనైనా క్షేత్ర స్థాయిలో పర్యవేక్షణ ముఖ్యమన్నారు. పర్యావరణం బాగుండాలని కోరుకునే వాళ్లలో తానూ ఒకరినని తెలిపారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా నిలబడాల్సిన అవసరం ఉందని చెప్పారు. పర్యావరణ పరిరక్షణకు అందరి సలహాలు, సూచనలు అవసరమని పేర్కొన్నారు. సరైన నిర్ణయంతోనే మంచి ఫలితాలు వస్తాయని చెప్పారు."నిపుణులు,

## గత పదేళ్లలో కేసీఆర్ ప్రభుత్వం ఎన్ని ఉద్యోగాలు ఇచ్చింది..?



గత పదేళ్లలో కేసీఆర్ సర్కారు ఎన్ని ఉద్యోగాలు ఇచ్చిందని ప్రశ్నించారు.ప్రజలు, పార్టీ కార్యకర్తల నుంచి వినతులు స్వీకరించిన అనంతరం ఆయన మాట్లాడారు. తాము చిత్తశుద్ధితో ఉద్యోగాలు భర్తీ చేస్తున్నట్లు చెప్పారు. విద్యార్థులు, నిరుద్యోగులు తమ ప్రభుత్వంపై సంతృప్తిగా ఉన్నారని పేర్కొన్నారు. గత ప్రభుత్వం 150 మందికి మాత్రమే విదేశీ విద్యానిధి ఇచ్చిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం 500 మందికి విదేశీ విద్యానిధి ఇస్తోందని వివరించారు.ప్రభుత్వంపై మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి వ్యాఖ్యలను పొన్నం ప్రభాకర్ ఖండించారు. 'మూసీ నిర్వాసితులకు పునరావాసం కల్పించాకే ఖాళీ చేయిస్తున్నాం. రెండు పడక గదుల ఇళ్లు ఇవ్వడంతో పాటు నిర్వాసితుల పిల్లల విద్యకు చర్యలు తీసుకుంటాం. బీసీ సంక్షేమ శాఖ, బీసీ కమిషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ శాఖ ద్వారా కులగణన చేపడతాం' అని పొన్నం ప్రభాకర్ తెలిపారు.

# ఫేసు టు ఫేస్ కూర్చుందాం రండి

హెలీకాప్టరులో వెళ్లేవారని.. కానీ చంద్రబాబు జేసీబీల్లో పర్యటించారన్నారు. నీట మునిగిన ప్రతి ఇంటిని కడిగించారని తెలిపారు. జగన్‌ది అంతా ఫేక్ బతుకు.. ఎందుకీ బతుకు అంటూ మండిపడ్డారు. 11 సీట్లు వచ్చేసరికి జగనుకు చిప్ పోయినట్టుంది అంటూ విమర్శించారు. పుంగనూరులో ఓ అమ్మాయిని చంపేస్తే.. నలుగురు రేప్ చేసి చంపేశారని వైసీపీ ప్రచారం చేస్తోందని అన్నారు. తాను చేసే అవినీతే అందరూ చేసేస్తారనే భ్రమలో జగన్ ఉన్నారన్నారు. "మేం పేరు కోసం కాదు.. ప్రజల కోసం పని చేశాం. ప్రజల కోసం పని చేస్తే.. పేరు ఆటోమేటిగ్గా వస్తుంది. అధికారిక చిహ్నాలను దుర్వినియోగం చేస్తున్నారు.. చర్యలు తీసుకుంటాం. రంగులకు.. సర్వే రాళ్లకు, ఎగ్ పఫ్‌ల కోసం వందల కోట్లు ఖర్చు పెట్టిన వాళ్లా మా గురించి మాట్లాడేది..? అంటూ హోంమంత్రి అనిత ఆగ్రహం వ్యక్తం చేశారు.వైకాపా నేతలు అనవసర ఆరోపణలు చేస్తున్నారని మంత్రులు అనిత, అనగాని సత్యప్రసాద్, నారాయణ విమర్శించారు. వరద సాయంపై అమరావతిలో నిర్వహించిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు.సుమారు 110 రోజుల పాలనలో ఎన్ని మంచి పనులు చేశామో తెలుసుకోవాలన్నారు. ఇకనైనా బురద రాజకీయాలు మానుకొని చేస్తున్న మంచి పనులు గుర్తించాలన్నారు. సాక్షి తప్పుడు కథనాలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని చెప్పారు. పదేపదే దుష్ప్రచారాలు చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు."వరద సాయం కింద మొత్తం ఖర్చయింది రూ.601 కోట్లు. ఆహారానికి రూ.92.5 కోట్లు, తాగునీటికి రూ. 11.2 కోట్లు, మెడికల్ కేర్‌కు రూ.4.55 కోట్లు, పారిశుద్ధ్యానికి రూ.22.56 కోట్లు ఖర్చయింది. ఎన్టీఆర్ జిల్లాలో రూ.139.44 కోట్లు ఖర్చు పెట్టాం. వరదలతో తీవ్రంగా నష్టపోతే ఆదుకోవాల్సిందిపోయి.. విమర్శలు చేస్తారా? విపత్తు సమయంలో ఒకవైపు వరద, మరోవైపు వర్షపు నీటితో అతులాకుతమైంది. నాలుగు రోజులు నీళ్లలోనే ఉండటం వల్ల తాగునీటి సరఫరా లేదు. యుద్ధ ప్రాతిపదికన నీళ్లు ఇచ్చాం.ప్రజల కష్టాలు తెలిసిన వ్యక్తి కాబట్టే సీఎం చంద్రబాబు ఎప్పటికప్పుడు మాకు ఆదేశాలిచ్చారు. పాలు, బిస్కెట్లు ఇలా అన్నిరకాల వస్తువులు బాధితులకు వెంటనే అందజేశాం. పారిశుద్ధ్య నిర్వహణ కోసం బయట ప్రాంతాల నుంచి 7 వేల మందిని పిలిపించాం.

## ప్రతిపక్షం ఎన్ని కుటిల ప్రయత్నాలు చేసినా.. డీఎస్సీ ప్రక్రియ ఆగలేదు

మొదటి పేజి తరువాయి



అనుకున్న సమయానికి డీఎస్సీ ప్రక్రియను పూర్తి చేశామన్నారు. హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో టీచర్లకు ఉద్యోగ నియామక పత్రాలు అందజేత కార్యక్రమంలో భట్టి మాట్లాడారు."ఏళ్ల తరబడి పదోన్నతులు, బదిలీల్లేక టీచర్లు ఇబ్బందులు పడ్డారు. మా ప్రభుత్వం రాగానే టీచర్ల పదోన్నతులు, బదిలీలు పూర్తి చేసింది. డీఎస్సీపై ప్రతిపక్షం చాలా కుటిల ప్రయత్నాలు చేసింది. అయినా.. డీఎస్సీ ప్రక్రియ ఆగలేదు" అన్నారు.మరోవైపు, రాష్ట్రంలో 10వేల మందికి పైగా అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేయనున్నారు. ఈ ఏడాది ఫిబ్రవరిలో 11,062 పోస్టుల భర్తీకి ప్రభుత్వం శ్రీకారం చుట్టిన విషయం తెలిసిందే. కేవలం ఏడు నెలల్లోనే మెగా డీఎస్సీ ప్రక్రియను రేవంత్ సర్కార్ పూర్తి చేసింది. డీఎస్సీ పరీక్షలకు 2.46లక్షల మంది అభ్యర్థులు హాజరయ్యారు. బ్యాక్‌లాగ్ పోస్టులు మిగిలిపోకుండా మొత్తం ప్రక్రియను ప్రభుత్వం పూర్తి చేసింది. మొత్తం 2,515 స్కూల్ అసిస్టెంట్లు, 685 భాషా పండితులు, 6277 ఎస్‌జీటీ, 145 పీఈటీ, 103 స్పెషల్ ఎడ్యుకేటర్ల పోస్టులు, 281 ఎస్జీటీ స్పెషల్ ఎడ్యుకేషన్ పోస్టులను భర్తీ చేశారు. అత్యధికంగా హైదరాబాద్ జిల్లా నుంచి 761మంది, అత్యల్పంగా పెద్దపల్లి జిల్లా నుంచి 82మందినియామక పత్రాలు అందుకోనున్నారు. కోర్టు కేసులు, ఇతర సమస్యలతో 1056 పోస్టుల భర్తీ ప్రక్రియ పెండింగ్‌లో ఉంది.ప్రతిపక్షం డీఎస్సీపై ఎన్ని కుటిల ప్రయత్నాలు చేసినా, ఆటంకాలు సృష్టించినా అనుకున్న సమయానికి డీఎస్సీ ప్రక్రియను పూర్తి చేశామని ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క అన్నారు. ఎల్బీ స్టేడియంలో టీచర్లకు ఉద్యోగ నియామక పత్రాలు అందజేసిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కొలువుల కోసమే ప్రత్యేక తెలంగాణ ఏర్పాటు పోరాటం జరిగిందని గుర్తు చేశారు. అయినప్పటికీ గత ప్రభుత్వం పదేళ్ల కాలంలో ఉద్యోగాల భర్తీకి ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆరోపించారు.పేదలకు నాణ్యమైన విద్యను అందించాలనే ఉద్దేశంతో టీచర్ పోస్టులను భర్తీ చేసినట్లు చెప్పారు. ఏళ్ల తరబడి పదోన్నతులు, బదిలీలు లేక ఉపాధ్యాయులు ఇబ్బందులు పడ్డారని తెలిపారు. తమ ప్రభుత్వం రాగానే టీచర్లకు పదోన్నతులు, బదిలీలు పూర్తి చేసిందన్నారు. డీఎస్సీపై ప్రతిపక్షం ఎన్ని కుట్రలు చేసినా ఆగలేదన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో.. ఇటీవల టీచర్లుగా ఎంపికైన అభ్యర్థులకు ఉద్యోగ నియామక పత్రాలు అందజేత కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. నాడు కొలువుల కోసం తెలంగాణ పోరాటం జరిగిందని గుర్తు చేశారు. కొలువుల కోసం కొట్లాడి తెచ్చుకున్న తెలంగణలో.. పదేళ్లలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నడూ ఉద్యోగాల గురించి ఆలోచన చేయలేదని విమర్శించారు.కానీ నేడు కాంగ్రెస్ పాలనలో తెలంగాణలో నిరుద్యోగులకు కొలువులు వస్తున్నాయని చెప్పుకొచ్చారు. డీఎస్సీని ప్రకటిస్తే ధర్నాలు చేసి ఆపించాలని కుటిల ప్రయత్నాలు చేశారని. వాళ్ల కుటిల ప్రయత్నాలను తిప్పికొట్టి ఉద్యోగ భర్తీ ప్రక్రియను పూర్తి చేశామని ఈ సందర్భంగా భట్టి చెప్పుకొచ్చారు. అలాగే తెలంగాణ రాష్ట్రంలోని ఉపాధ్యాయులకు నియామక పత్రాలు ఇస్తున్నామని..ఇంతకంటే ఆనందం మాకు మరొకటి లేదని..ముందుగా చెప్పిన సమయానికి నియామక పత్రాలు అందిస్తున్నామని.. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఎల్బీ స్టేడియంలో చెప్పుకొచ్చారు. అనంతరం తెలంగాణ ముఖ్యమంత్రి చేతుల మీదుగా 10 వేల మంది అభ్యర్థులకు ఉద్యోగ నియామక పత్రాలు అందజేశారు.

# జాతీయ మానవ హక్కుల కమిటీ ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం



హసన్ పర్తి మండలం **(అక్టోబర్ 09 జనం రిపోర్టర్) :** హైదరబాద్ కొంపల్లి లో జాతీయ మానవ హక్కుల కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ఆత్మీయ సమ్మేళనం లో వరంగల్ జిల్లా చైర్మన్ చంద్రగిరి సునీల్ కుమార్, వైస్ చైర్మన్ గంగుల అశోక్,నాగరాజులు పాల్గొన్నారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాష్ట్ర చైర్మన్ బద్దిబడగ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ అవినీతి అక్రమాలను వెలికి తీసి న్యాయస్థానాల ద్వారా అరికట్టడం, ప్రతి నిరుపేద సామాన్యులకు న్యాయసలహాలు సేవలు అందివ్వడం, ప్రజల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకురావడం అలాగే పేద ప్రజలకు ప్రభుత్వ పథకాలు దక్కేల కృషి చేయడం, విద్య వైద్యంలో ఉన్న లోపాలు గుర్తించి ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తూ ప్రమాణాలు మెరుగుపరచటకు కృషి చేయడం,మానవ హక్కుల ఉల్లంఘనను నిరోధించడం ప్రభుత్వ ప్రజా ఆస్తులు కాపాడడం ప్రజా ధనం దుర్వినియోగం కాకుండా చూడడం ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతి అసమర్ధ అధికారులను ఆధారాలతో ని నిరూపించి సమాజంలో దోషులుగా చూపడం అవినీతి అక్రమాలపై రాజీలేని పోరాటం ప్రొసీజర్ తో పనిచేయాలని దిశా నిర్దేశం చేసారు. ఈ సమావేశం లో వరంగల్ జిల్లా చైర్మన్ సునీల్ కుమార్ చంద్రగిరి మాట్లాడుతూ,రాష్ట్ర అధ్యక్షులు చేసిన చర్చలు,ఇచ్చిన సలహాలు,సూచనలు పాటిస్తూ,సంస్థ కోసం,సంఘం కోసం,సమాజ హితం కోసం,నీతి నిజాయితి గా ఉంటూ,పేదలకు నిస్వార్థ సేవలు అందిస్తామని హామి ఇచ్చారు.ప్రజలకు ప్రభుత్వానికి,అధికారులకు వారధి ల ఉంటూ,అవినీతి అంతం, ఎన్ ఎచ్ ఆర్ సి పంతం అని ఆయన అన్నారు.కార్యక్రమం లో రాష్ట్ర జాయింట్ సెక్రటరీ బాలినేని లక్ష్మి,వరంగల్ జిల్లా కన్వీనర్ యశోద,జ్యోతి, ఇందిర, శ్రీధర్ వివిధ జిల్లాల చైర్మన్ లు,ఈసి మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

# శేరిలింగంపల్లి డివిజన్లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే రేకపూడి గాంధీ, కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్..



రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం **(అక్టోబర్ 09 జనం రిపోర్టర్) :** శేరిలింగంపల్లి డివిజన్ లో రూ. 1 కోటి 95. 25 లక్షల అంచనా వ్యయంతో పలు అభివృద్ధి పనులను ఎమ్మెల్యే అరేఖపూడి గాంధీ, కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్. కలిసి ప్రారంభించారు. మౌలిక సదుపాయాల కల్పన కోసం మొదటగా పాపి రెడ్డి నగర్ నుండి జిహెచ్ఎంసి జోనల్ ఆఫీస్ వరకు రూ. 63 లక్షల అంచనా వ్యయంతో చేపట్టబోయే లింకు రోడ్డు నిర్మాణం పనులకు శంకుస్థాపన కార్యక్రమం. రెండవ నిర్మాణ పనులకు గుల్మోహర్ పార్క్ నుండి నల్లగండ్ల ఫ్లై ఓవర్ వెళ్లే మార్గంలో రిజెంట్ పార్క్ ప్రక్కన రూ. 15.00 లక్షల అంచనా వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు మరియు రూ. 17.25 లక్షల అంచనా వ్యయంతో ప్రహరీ గోడ నిర్మాణం పనులకు శంకుస్థాపన కార్యక్రమం. మూడవ నిర్మాణ పనులకు సెంట్రల్ పార్క్ ఫేస్ -1 లో రూ. 50లక్షల వ్యయంతో చేపట్టబోయే సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన కార్యక్రమం. నాలుగోవ పనులకు సెంట్రల్ పార్క్ ఫేస్ -2 లో రూ. 50 లక్షల అంచనా వ్యయంతో చేపట్టబోయే సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి, అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..శేరిలింగంపల్లి డివిజన్ ను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నామని వారు తెలిపారు. అభివృద్ధి పనుల పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ ఎమ్మెల్యే ఇరువురికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసీ సంభంధిత అధికారులు, పోలీస్ అధికారులు, డివిజన్ అధ్యక్షులు రాజు యాదవ్, డివిజన్ అధ్యక్షులు వీరేశం గౌడ్, ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, సీనియర్ నాయకులు కొండల్ రెడ్డి, శ్రీనివాస్ రాజ్ ముదిరాజ్, రాంచందర్, వార్డ్ మెంబర్ శ్రీకళ, వార్డ్ మెంబర్ రాంబాబు, కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్, గోపాల్ యాదవ్, సెంట్రల్ పార్క్ ఫేస్ 1 ప్రెసిడెంట్ రామ కృష్ణ, సెంట్రల్ పార్క్ ఫేస్ 2 ప్రెసిడెంట్ భాస్కర్ రెడ్డి, అరుణ రెడ్డి, బసవయ్య, వెంకటేశ్వర్లు, రాజ్ కుమార్, రమేష్, రమణ, వేణుగోపాల్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, లింగారెడ్డి, బబ్లు, గణేష్, సైదులు, మహేందర్, కుటుంబ రావు, వెంకటేష్, మహిపాల్ రెడ్డి, శశాంక్, సుధారాణి, లక్ష్మి, గౌసియా, కళ్యాణి, ఆయా కాలనీ అసోసియేషన్ అనుబంధ సంఘ ప్రతినిధులు, శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు..

# కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించిన మక్తల్ ఎమ్మెల్యే



అమరచింత వనపర్తి జిల్లా **(అక్టోబర్ 09 జనం రిపోర్టర్) :** అమరచింత మండల కాంగ్రెస్ పార్టీ బిసి సెల్ మండల అధ్యక్షుడు పోషిరిగారి విష్ణు తండ్రి దశరథం ఇటీవల అనారోగ్య కారణంతో పరమపదించారు. విషయం తెలిసి టిపిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి కల్లుగీత డిపార్ట్మెంట్ చైర్మన్ నాగరాజు గౌడ్ తో కలిసి బుధవారం అమరచింత పట్టణంలోని విష్ణు స్వగృహంలో పోషిరిగారి దశరథం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా విష్ణు కుటుంబాన్ని పరామర్శించి అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసి ధైర్యంగా ఉండాలని అండగా ఉంటానని చెప్పారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఆయూబ్ ఖాన్ అమరచింత కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మహేందర్ రెడ్డి ,అమరచింత కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అరుణ్ కుమార్ , అమరచింత మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు హనుమంతు నాయక్,చిరంజీవి ప్రకాశం శ్యాం కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ ఉద్యోగాలు సాధించిన గురు శిష్యులు





అమరచింత వనపర్తి జిల్లా **(అక్టోబర్ 09 జనం రిపోర్టర్) :** ఒకే డీఎస్సీలో గురు శిష్యులు టీచర్ కొలువులు సాధించిన సంఘటన వనపర్తి జిల్లా అమరచింత మండల కేంద్రంలో చోటుచేసుకుంది. అమరచింత మునిసిపాలిటీ కేంద్రానికి చెందిన తిరుమలే అనిత ఆత్మకూరు పట్టణంలోని ఓ ప్రైవేటు కళాశాలలో విద్యను అభ్యసించింది. మండలంలోని సింగపేట గ్రామానికి శ్రీనివాసులు అదే కాలేజీలో అనితకు గురువుగా విద్యను బోధించారు. ఇటీవల ప్రకటించిన డీఎస్సీ పోస్టుల్లో శ్రీనివాసులకు స్కూల్ అసిస్టెంట్ సోషల్, అనితకు ఎగ్జిట్ ఉద్యోగం వచ్చింది. దీంతో కళాశాల యాజమాన్యం లెక్చరర్స్ అమరచింత సింగంపేట ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు.

# గ్రామ పంచాయతీ పరిపాలన శిక్షణా కార్యక్రమం





బాపట్ల **(అక్టోబర్ 09 జనం రిపోర్టర్) :** బాపట్ల మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బుధవారం వివిధ గ్రామ పంచాయతీలకు సంబంధించిన ఉప సర్పంచులకు, వార్డు సభ్యులకు గ్రామపంచాయతీ పరిపాలన గురించి శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న బాపట్ల ఎంపీడీవో బి. బాబురావు మాట్లాడుతూ గ్రామ పంచాయతీ నిర్వహించవలసిన ప్రాథమిక విధులైన మంచినీటి సరఫరా ,పారిశుధ్యం, విద్యుత్ సౌకర్యం తోపాటు ప్రభుత్వం ప్రవేశపెట్టే వివిధ సంక్షేమ పథకాల గురించి వాటి అమలు తీరుతెన్నులు గురించి స్థానిక పరిపాలనలో ముఖ్య భూమిక పోషిస్తున్న ఉప సర్పంచులు, వార్డు సభ్యులు క్రియాశీలకంగా వ్యవహరించాలని చెప్పారు. పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో అక్టోబర్ 14 నుండి 21 వరకు జరగనున్న పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిధుల తో పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించడం జరుగుతుందని, స్థానిక ప్రజా ప్రతినిధులు ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని ఎంపీడీవో బాబురావు కోరారు. పరిపాలన అధికారి కె. లావణ్య, పంచాయతీ కార్యదర్శులు , రిసోర్స్ పర్సన్స్ పల్నాటి శ్రీరాములు, బి. సుధాకర్, జున్ను మరియమ్మ, కరిముల్లా, సాయి పవన్ తదితరులు వివిధ అంశాలపై శిక్షణ ఇచ్చారు.

# కనిగిరి నియోజకవర్గ ప్రజలు సుభిక్షంగా ఉండాలి

## బైరవకోనలో ప్రత్యేక పూజలు చేసిన. దద్దాల నారాయణ యాదవ్



కనిగిరి **(అక్టోబర్ 09 జనం రిపోర్టర్) :** కనిగిరి నియోజకవర్గంలోని సియస్ పురం మండలంలో వెలసి ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పర్యాటక శైవక్షేత్రమైన భైరవకోనలో బుధువారం కనిగిరి నియోజకవర్గం వైసీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా స్టానిక జలపాతం వీక్షించి అనంతరం త్రిముఖ దుర్గాంబ అమ్మవారు మరియు కాలభైరవేశ్వర స్వామి, నగరేశ్వరస్వామి, ఇతర శివలింగాలను దర్శించుకుని కనిగిరి నియోజకవర్గం ప్రజలు సుభిక్షంగా ఉండాలని అభిషేకం, కుంకుమార్చన,రుద్ర యాగ హెూమం పూజలు నిర్వహించారు. ఆయనకు దేవస్థాన అర్చకులు సత్కరించి తీర్ధ ప్రసాదాలు అందజేసి ఆశీర్వదించారు. ఈకార్యక్రమంలో మండల కన్వీనర్ భువనగిరి వెంకటయ్య,భైరెడ్డి తిరుపతిరెడ్డి, ముడమాల నారాయణ రెడ్డి,మేడబోయిన వెలుగొండయ్య,బక్కా దేవదానం, బక్కా భాగ్యరాజు, ఆదినారాయణ రెడ్డి, నాగిరెడ్డిపల్లి సర్పంచ్ సైకం స్వర్ణ ఏడుకొండలు రెడ్డి, వాకమళ్ల రాజశేఖర్ రెడ్డి,గంజి రవీంద్రరెడ్డి, ఆవుల తిరుపతిరెడ్డి,తమ్మినేని శివరామిరెడ్డి,ఈర్ల శ్రీను, కంటూ కేశవ, డబ్బుకోట్టు వెంకటేష్ పాల్గొన్నారు.

# మస్తానమ్మను పరామర్శించిన కనిగిరి వైసీపీ ఇంచార్జి దద్దాల



కనిగిరి **(అక్టోబర్ 09 జనం రిపోర్టర్) :** ఇటీవల జరిగిన ఆటో ప్రమాదంలో గాయపడిన సియస్ పురం మండలం రేగులచిలక పంచాయతీ గణేశునిపల్లి గ్రామానికి చెందిన వైసీపీ కార్యకర్త మస్తానమ్మను కనిగిరి నియోజకవర్గం వైసీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ ఆమే నివాసనికి వెళ్లి బుధువారం పరామర్శించారు.ఈ సందర్భంగా ఆమే ప్రమాదానికి గల కారణాలు మరియు ప్రస్తుతం తన ఆరోగ్య పరిస్థితిని గురించి అడిగి తెలుసుకుని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.మస్తానమ్మను పరామర్శించిన వారిలో మండల కన్వీనర్ భువనగిరి వెంకటయ్య,భైరెడ్డి తిరుపతిరెడ్డి,మేడబోయిన వెలుగొండయ్య,బక్కా దేవదానం, బక్కా భాగ్యరాజు,మూడమాల నారాయణ రెడ్డి, ఆదినారాయణ రెడ్డి, నాగిరెడ్డిపల్లి సర్పంచ్ సైకం స్వర్ణ ఏడుకొండలు రెడ్డి, వాకమళ్ల రాజశేఖర్,గంజి రవీంద్రరెడ్డి, ఆవుల తిరుపతిరెడ్డి,తమ్మినేని శివరామిరెడ్డి,ఈర్ల శ్రీను, కంటూ కేశవ, డబ్బుకోట్టు వెంకటేష్ తదితరులు ఉన్నారు

# చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో వ్యక్తి హత్య

## మర్మంగాలపై దాడి పాల్పడ్డావా గుర్తు తెలియని వ్యక్తులు..



రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి నియోజకవర్గం **(అక్టోబర్ 09 జనం రిపోర్టర్) :** చందానగర్ పీఎస్ లో ఒక హత్య కేసు నమోదైంది మరణించిన వ్యక్తి:- తన్నీరు మలాద్రి తండ్రి / పెద్ద మాలకొండయ్య, వయస్సు 36 సంవత్సరాలు, ఒక వృత్తి : సెంరింగ్ వర్క్, నివాస స్థలం తారానగర్, శేరిలింగంపల్లి. దారకానిపాడు గ్రామం, గుడ్లూరు మండలం, నెల్లూరు జిల్లా.ఫిర్యాదుదారు. తన్నీరు శ్రీనివాసరావు తండ్రి వెంకటయ్య, వయస్సు: 37 సంవత్సరాలు, వృత్తి : మేసన్, నివాస స్థలం తులసినగర్, ఆల్విన్ కాలనీ, కూకట్పల్లి. వాస్తవాలు:- 08.10.2024న సుమారు 2100 గంటల సమయంలో ఫిర్యాదుదారుకు బంధువైన మాధవరావు నుండి ఫోన్ కాల్ వచ్చి ఫిర్యాదుదారు బంధువు తన్నీరు మలాద్రి తండ్రి పెద్ద మాలకొండయ్య అనే వ్యక్తి సోదరుడు. మరణించిన వ్యక్తి, వయస్సు: 36 సంవత్సరాలు. , వృత్తి: సెంట్రింగ్ పని చనిపోయింది. సుమారు 6 సంవత్సరాల క్రితం అతని సోదరుడు.మరణించిన వ్యక్తి తన్నేరు మలాద్రి నెల్లూరు జిల్లా, గుడ్లూరు మండలం దారకానిపాడు గ్రామం నుండి హైదరాబాద్కు వలస వచ్చి కుటుంబ సభ్యులతో కలిసి సెంట్రింగ్ పనులు చేస్తూ తారానగర్, శేరిలింగంపల్లి లో నివాసముంటున్నాడు. 30.09.2024 న మరణించిన వ్యక్తి భార్య తన్నీరు మాధవి, వయస్సు 30 సంవత్సరాలు మరియు అతని ఇద్దరు కొడుకులు వారి బంధువుల వివాహం కోసం స్వగ్రామానికి వెళ్లారు. తర్వాత ఫిర్యాదుదారు వెంటనే ఆ స్థలానికి చేరుకుని, అతని సోదరుడు లుంగీపై రక్తపు మరకలతో మంచంపై పడి ఉండటాన్ని చూశాడు మరియు అతని పురుషాంగం కింద భాగం తెగిపోయి, భారీ రక్తస్రావం కనిపించింది. తర్వాత మృతుడి సొంత సోదరి అరుణను అడిగితే ఫిర్యాదుదారుడికి తెలియడంతో ఆమె 08.10.2024న సుమారు 0800 గంటలకు మాలాద్రి ఇంటికి వచ్చి మాలాద్రితో మాట్లాడానని, అదే రోజు సాయంత్రం అరుణ తలుపు మూసి ఉండటాన్ని గమనించిందన్నారు. ఆమె అతన్ని పిలిచింది, కానీ అతని నుంచి సమాధానం రాకపోవడంతో ఆమెని, అతను ద్రపోతున్నాడని భావించి అక్కడి నుంచి వెళ్లిపోయింది.సుమారు సాయంత్రం 6 : గంటల సమయంలో అరుణ కొడుకు అరుణకి ఫోన్ చేసాడు, మాలాద్రి మామయ్య ఫోన్ తీయలేదు, వెళ్లి చూడు, అరుణ వచ్చి తలుపు తెరవమని అరిచిన తలుపులు తెరవకపోవడంతో ఆమె తలుపు తోసి తెరిచి చూసింది అతను మంచం మీద రక్తంతో తడిసి పడి ఉండటాని చూసి వెంటనే ఆమె అరిచింది ఆమె అరుపులకు ఇరుగుపొరుగు వారు వచ్చి 108 అంబులెన్స్కు ఫోన్ చేయగా, అంబులెన్స్ వచ్చి తనిఖీ చేయగా అప్పటికే మలాద్రి మృతి చెందినట్లు తెలిపారు. వెంటనే చందానగర్ పోలీస్ స్టేషన్ కి సమాచారం ఇచ్చిన ఫిర్యాదుదారుడు, మృతుడు హత్యకు గురైనట్లు అనుమానం వ్యక్తం ేస్తూ మాలాద్రిని గుర్తు తెలియని వ్యక్తులు హత్య చేసి ఉంటారని అనుమానం వ్యక్తం చేశాడు. డి.పాలవెల్లి, ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. డి. పాలవెల్లి, ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్..

# ఉప ముఖ్యమంత్రి తో కలిసి అమ్మవారిని దర్శించుకున్న ఎంపి కేశినేని శివనాథ్



ఎన్టీఆర్ జిల్లా, విజయవాడ, **(అక్టోబర్ 09 జనం రిపోర్టర్) :** మూల నక్షత్ర పర్వదినమైన బుధవారం ఇంద్రకీలాద్రి పై శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానంలో శ్రీ సరస్వతీ దేవి అవతారంలో కొలువుతీరిన జగన్మాతను ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, హెూమ్ మినిస్టర్ వంగలపూడి అనిత తో కలిసి విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ దర్శించుకున్నారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ , ఎంపి కేశినేని శివనాథ్ , హెూమ్ మినిస్టర్ అనిత ఒకే సయమంలో దర్శనం కోసం రావటం జరిగింది. వీరికి దేవాదాయ శాఖ కమిషనర్ సత్యనారాయణ, కార్యనిర్వహణాధికారి కెఎస్ రామరావులు ఆలయ అధికారులు, వేద పండితులు శాస్త్రోక్తంగా మేళ తాళాలతో స్వాగతం పలికారు. దర్శనానంతరం రాష్ట్ర హెూమ్ శాఖ మంత్రి వంగలపూడి అనిత, విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ లతో కలిసి దేవాదాయ శాఖ అధికారులు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు అమ్మవారి చిత్రపటాన్ని, తీర్ధ ప్రసాదాలను అందించారు. అనంతరం పండితులు వేదాశీర్వచనం అందజేశారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తన కుమార్తె ఆద్య తో అమ్మవారిని దర్శించుకున్నారు.

# జగజ్జనని అనుగ్రహం,ఆశీస్సులు ప్రజలందరీపై వుండాలి: ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని)

## అమ్మవారికి సారె సమర్పించిన ఎంపి కేశినేని శివనాథ్ దంపతులు



ఎన్టీఆర్ జిల్లా, విజయవాడ, **(అక్టోబర్ 09 జనం రిపోర్టర్) :** దసరా శరన్నవరాత్రుల్లో భాగంగా ఏడవ రోజు బుధవారం ఇంద్రకీలాద్రి పై శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానంలో శ్రీ సరస్వతి దేవి అవతారంలో దర్శనమిచ్చిన అమ్మవారికి విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ దంపతులు పట్టు వస్త్రాలు సమర్పించారు.. ఆలయానికి విచ్చేసిన ఎంపి కేశినేని శివనాథ్ దంపతులకి ఆలయ అధికారులు సాదర స్వాగతం పలికారు. దర్శనానంతరం ఎంపి కేశినేని శివనాథ్ దంపతులను వేద పండితులు ఆశీర్వదించి అమ్మవారి తీర్ధ ప్రసాదాలతో అమ్మవారి చిత్రపటం అందజేశారు. ఈసందర్భంగా ఎంపి కేశినేని శివనాథ్ మాట్లాడుతూ జగన్మాతకు పట్టు వస్త్రాలు సమర్పించే అవకాశం రావడం పూర్వజన్మ సుకృతమన్నారు. జగజ్జనని ఆశీస్సులు, అనుగ్రహం రాష్ట్ర పురోగాభివృద్ధిపై, ప్రజలందరిపై వుండాలని వేడుకొన్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు సామాన్య భక్తుల అందరికీ అమ్మవారి దర్శనం కలిగేలా ఏర్పాట్లు చేయటం జరిగిందన్నారు. అదే సమయంలో దర్శనంకు విచ్చేసిన హెూమ్ మినిస్టర్ వంగపూలపూడి అనిత ఎంపి కేశినేని శివనాథ్ దంపతులను కలవటం జరిగింది.

# ఎన్టీపీసీ చాచా నెహ్రూ పార్క్లో ఘనంగా దుర్గా పూజ వేడుకలు.....

## దుర్గా పూజ వేడుకలను ప్రారంభించిన ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కేదార్ రంజన్ పాండు,డాక్టర్ చిన్మయి దాస్....



రామగుండం **(అక్టోబర్ 09 జనం రిపోర్టర్) :** రామగుండం ఎన్టీపీసీ లో దుర్గా పూజ ఉత్సవాల ద్వారా భారతదేశ పండుగలను ఏకం చేయడం ఎన్టీపీసీ ముఖ్య కారణం రామగుండం తెలంగాణ ఎన్టీపీసి లో ఘనంగా దుర్గా పూజ వేడుకలు 8 మంగళవారం అక్టోబర్ 2024న. చాచా నెహ్రూ పార్క్లో షష్టి పూజతో ప్రారంభమయ్యాయి. ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కేదార్ రంజన్ పాండు, దీప్తి మహిళా సమితి అధ్యక్షులు డాక్టర్ చిన్మయి దాస్, నేతృత్వంలో నిర్వహించబడిన ఆత్మీయ సంధ్యా ఆరతి తరువాత, మాత దుర్గా విగ్రహానికి సాంప్రదాయ పూజతో ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. వారి భక్తి, ఆ తర్వాత జరిగిన ఆధ్యాత్మిక వాతావరణానికి నాంది పలికింది. కేదార్ రంజన్ పాండు తన ప్రసంగంలో మొత్తం ఎన్టీపీసీ కుటుంబాలకు హృదయపూర్వక దుర్గాపూజ శుభాకాంక్షలు తెలియజేసారు, ఉద్యోగులు, వారి కుటుంబాలు ఆనందకరమైన వేడుకల్లో మునిగిపోయేలా ప్రోత్సహించారు. ఎన్టీపీసీ కమ్యూనిటీలో ఐక్యతను పెంపొంది ంచడంలో, బంధాన్ని బలోపేతం చేయడంలో ఇటువంటి సాంస్కృతిక కార్యక్రమాల ప్రాముఖ్యతను ఆయన వివరించారు. కేవలం పూజలు జరుపు కోవడంతో పాటు,ఎన్టీపీసీ రామగుండం, దాని ఏకీకృత ఉత్సవ కమిటీ ద్వారా, భారతదేశంలోని విభిన్న సంస్కృతీ సంప్ర



దాయాలను ఒకే తాటిపైకి తీసుకు వస్తోంది. కొనసాగుతున్న ఉత్సవాల్లో దక్షిణం నుండి బతుకమ్మ, తూర్పు నుండి సిందూర్ ఖేలా, గ్రాండ్ పండల్ పూజ, ఉత్తరాదికి చెందిన రావణ్ దహన్ యాంపర్సండ్, రామ్లీలా , పశ్చిమం నుండి ఉత్సాహభరితమైన గర్బా-దాండియా ఉంటాయి. ఈ విశిష్ట చౌరవ భిన్నత్వంలో ఏకత్వ స్ఫూర్తిని ప్రతిబింబిస్తుంది, ఎన్టీపీసీ మొత్తం దేశం యొక్క సాంస్కృతిక ఫాబ్రిక్ను సూచిస్తుంది. 8. అక్టోబర్ 2024 నుండి, 12 అక్టోబర్ 2024 వరకు,ఎన్టీపీసీ కుటుంబం దేశంలోని వివిధ ప్రాంతాల నుండి సంప్రదాయాలను గౌరవిస్తూ, దుర్గాపూజను వివిధ రూపాల్లో జరు పుకుంటుంది. ఈప్రతిపాదన ఎన్టీపీసీ దేశాన్ని శక్తివంతం చేయడానికి మాత్రమే కాకుండా, భారతదేశం యొక్క గొప్ప సాంస్కృతిక వారసత్వాన్ని పెంపొందించడానికి కూడా అంకితం చేయ బడిందని, ఒక అందమైన రిమైండర్గా పనిచేస్తుంది, ప్రతి ఉద్యోగి తన స్వంతం, గర్వంగా భావించేలా చేస్తుంది. మొదటి రోజు 2,500 మంది హాజరయ్యారు. ఎన్టీపీసీ ప్రతిభావంతులైన పిల్లలచే గొప్ప సాంస్కృతిక కార్యక్రమం, అందరికీ భండార ప్రసాదం పంపిణీ, ఉత్సాహ భరితమైన ప్రదర్శనలు, అఖండమైన భాగస్వామ్యం, రాబోయే రోజుల వేడుకలకు సంతోషకరమైన స్వరాన్ని నిర్వహించింది ,



ఇక్కడ మరిన్ని సాంస్కృతిక, మతపరమైన కార్యకలాపాలు ఉద్యోగులను ఒకచోట చేర్చుతాయి. బతుకమ్మ, బొమ్మల కొలువు, దాండియా-గర్బా , సిందూర్ ఖేలా, రావణ్ దహన్, రామలీలా వంటి కార్యక్రమాలతో, ఎన్టీపీసీ రామగుండం నిజంగా భారతదేశంలోని అన్ని పండుగలను సమాన ఉత్సాహంతో జరుపుకునే వేదికను సృష్టిస్తోంది, ఇది కలుపుగోలుగా , ఐక్యత స్ఫూర్తిని పెంపొందిస్తుంది.

# సింగరేణి సెక్టర్ -2 కమ్యూనిటీ హాల్ ని మినీ ఏసి కమ్యూనిటీ హాల్ గా మార్చాలి....

-శిథిలావస్థకు చేరుకున్న సింగరేణి కమ్యూనిటీ హాల్ను మరమ్మత్తులు చేసి పూర్వ వైభవం తీసుకురావాలి....

- స్థానిక ఎమ్మెల్యే మక్కాన్సింగ్ , ఆర్జీ వన్ జిఎం లలిత్ కుమార్ కి విన్నవించిన వెంటనే స్పందించి, పనులు ప్రారంభించేందుకు కృషి చేసిన, వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన మద్దెల దినేష్....

-మద్దెల దినేష్....





రామగుండం (అక్టోబర్ 09 జనం రిపోర్టర్) :గోదావరిఖని ప్రాంతంలోని ప్రభావిత 33-34 డివిజన్ల మధ్యలో ఉన్న సెక్టర్ -2 సింగరేణి కమ్యూనిటీ హాల్ పూర్తిగా శిథిలావస్థకు చేరుకొని కమ్యూనిటీ హాల్ పైన ఉన్నటువంటి రేకులు చెడిపోయి కరెంట్, మంచినీటి సౌకర్యం, సరైన డోర్లు లేక అసాంఘిక కార్యకలాపాలు కమ్యూనిటీ హాల్లో జరుగుతున్నాయని నాలుగు రోజుల క్రిందట రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ ఆర్జీ వన్ జిఎం లలిత్ కుమార్ లకు సందర్శనకు వచ్చినప్పుడు మద్దెల దినేష్ ఆధ్వర్యంలో కమ్యూనిటీ హాల్ను పూర్వ వైభవం తీసుకురావాలని, మరమ్మత్తులు చేసి మినీ కమ్యూనిటీ హాల్ గా తీర్చి దిద్దాలని వారికి విన్నవించడం జరిగిందిన్నారు. దానికి స్పందించి సెక్టర్-2 కమ్యూనిటీ హాల్ మరమ్మత్తులు చేసే విధంగా ఎమ్మెల్యే , ఆర్జీవన్ జిఎం ఆదేశాలు జారీ చేసి పనులను ప్రారంభించడం శుభ పరిణామం అని పేర్కొన్నారు.అనంతరం 33వ. డివిజన్ నాయకులు మద్దెల దినేష్ మాట్లాడుతూ, గతంలో ఫిట్టెడ్ బాత్రూమ్లు గా ఉండే ఈ స్థలంలో సింగరేణి యాజమాన్యంతో పోరాడి విన్నవించి కమ్యూనిటీ హాల్ నిర్మించాలని, అనేక పోరాటాల నిర్వహించి సాధించుకున్నామని, తదనంతరం ఏదో ఒక ఇబ్బందితో పలుమార్లు సెక్టార్-2 కమ్యూనిటీ హాల్ మూతపడడానికి కారణమయ్యేదని, అయినప్పటికీ వచ్చినటువంటి అధికారుల దృష్టికి తీసుకెళ్లి కమ్యూనిటీ హాల్ను పున ప్రారంభించుకోవడం జరుగుతున్నదన్నారు. ఇందులో భాగంగా నాలుగు రోజుల క్రిందట రామగుండం శాసనసభ్యులు మక్కాన్సింగ్ రాజు ఠాకూర్ , ఆర్జీవన్ జీఎం లలిత్ కుమార్ లు డివిజన్ కు విచ్చేసిన సందర్భంగా డివిజన్లోని పలు సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని, ముఖ్యంగా సింగరేణి కమ్యూనిటీ హాల్ (సెక్టార్ - 2 ) వారి ఇరువురికి హాల్ ను చూపించడం జరిగిందని, దీనిని వెను వెంటనే మరమ్మత్తులు చేసి కార్మికుల కుటుంబాలకు స్థానిక ప్రజలకు శుభకార్యాలకు అందుబాటులోకి తీసుకురావాలని, మినీ ఏసి కమ్యూనిటీ హాల్ గా తీర్చిదిద్దాలని వారికి విన్నవించడం జరిగిందన్నారు.కమ్యూనిటీ హాల్ మరమ్మత్తులు చేయాలని సింగరేణి అధికారులకు ఎమ్మెల్యే ఆదేశాలు జారీ చేసిన వెంటనే పనులు ప్రారంభం కావడం శుభపరిణామం అయినప్పటికీ కమ్యూనిటీ హాల్ లో అనేక సమస్యలు ఉన్నాయని ,హాల్ కు సరైన డోర్లు లేవని ఇనుప డోర్లు పుచ్చి పట్టిపోయాయని, కావున చెక్కతో చేసిన పటిష్టమైన దర్వాజలు ఏర్పాటు చేయాలని, సైడ్ వి గోడలు మరింత పెద్దగా పెంచాలని, అదేవిధంగా చుట్టూ ఉన్న కాంపౌండ్ వాల్ ను మరింత పైకి లేపి ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని, బాత్రూంలో పూర్తిగా చెడిపోయాయని, బాత్రూంలను మరమ్మత్తులు ఎక్స్టెన్షన్ చేయాలని, అదేవిధంగా వంట సమాగ్రి కొరకు సంబంధించిన ఒక చిన్న స్టోర్ రూమ్ ఉన్నప్పటికీ ,అది సరిపోకపోవడం లేదని , మరొక స్టోర్ రూమ్ను నిర్మాణం చేయాలని అదేవిధంగా మంచినీటి, విద్యుత్ సౌకర్యం వెనువెంటనే కల్పించాలని, కమ్యూనిటీ హాల్ కు అందమైన రంగులు వేయాలని ,డివిజన్ పక్షాన కోరుతున్నమన్నారు. ఖనిలోని ప్రైవేట్ కమ్యూనిటీ హాల్ లో కార్మికుల కుటుంబాల పిల్లల శుభకార్యాలు వివాహాలు జరిపించాలంటే 50 వేల రూపాయల నుండి లక్ష రూపాయల వరకు ప్రైవేటు కమ్యూనిటీ హాల్స్ యాజమాన్లు ఆర్థికంగా దోచుకుంటున్నారని ,అదే సింగరేణి కమ్యూనిటీ హాల్ అయితే ఎంతో కొంత నగదు చెల్లిస్తే మెయింటెనెన్స్ కింద కొంత తీసుకొని కార్యక్రమం అయిపోయినాక తిరిగి కార్మికునికి కొంత నగదు యాజమాన్యం ఇస్తుందని అన్నారు. కావున సెక్టర్-2 కమ్యూనిటీ హాల్ను పూర్తిగా ఏసి మినీ కమ్యూనిటీ హాల్ గా తీర్చిదిద్దాలని, పనులు జరుగుతున్న వేళ సివిల్ అధికారులు కమ్యూనిటీ హాల్కు వచ్చి పనులను పర్యవేక్షించాలని మద్దెల దినేష్ అధికారులను కోరారు. కమ్యూనిటీ హాల్ పునర్నిర్మాణం చేయడం పట్ల ఎమ్మెల్యే కి, ఆర్జీవన్ జీఎం కి మరొకసారి డివిజన్ ప్రజల పక్షాన కృతజ్ఞతలు తెలిపారన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో డిహెచ్పిఎస్ నగర కార్యదర్శి ఏర్రల రాజయ్య , డివిజన్ యువ నాయకులు ఆకాష్, ప్రసాద్ అజయ్, కిరణ్, జస్వంత్, గౌస్ రాజు, నరేష్, ప్రమోద్, తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## అథ్లెటిక్స్ పోటీలలో గెలుపొందిన క్రీడాకారిణిని అభినందించిన జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్, బాడీ బిల్డింగ్ అసోసియేషన్



ఎట్టపాక (అక్టోబర్ 09 జనం రిపోర్టర్) : భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ కోచ్ జివి రామిరెడ్డి. హనుమకొండ లో జరిగిన తెలంగాణ స్టేట్ అథ్లెటిక్స్ పోటీలలో అండర్ 16 విభాగంలో భద్రాచలం కు చెందిన షైక్ అఫ్రీన్ షాట్ పుట్ లో 9.43 మీటర్లు బంగారు పతకం సాధించింది. అండర్ 16 విభాగంలో జావలిన్ త్రో విభాగంలో 35.00 మీటర్లు వేసి కాంస్య పతకం సాధించింది. ఈ పథకాలు సాధించిన ఎస్కే అఫ్రీన్ ను భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ సభ్యులు, జిల్లా బాడీ బిల్డింగ్ అసోసియేషన్ అధ్యక్షులు టి వసంతరావు (సీనియర్ ప్రముఖ న్యాయవాది) అభినందించడం జరిగింది. ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ ఎస్ కే అఫ్రీన్ గతంలో కూడా జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొని ఎన్నో పతకాలను సాధించడమే కాకుండా జాతీయ స్థాయి పోటీల్లో కూడా పాల్గొనడం జరిగింది. చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించి రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఆటోడ్రైవర్ గా జీవనం సాగిస్తూ కూడా తన కూతురులో ప్రతిభను గుర్తించి ప్రోత్సహించిన షైక్ మస్తాన్ ను కూడా అభినందించారు. జిల్లాలో వున్నా ప్రతిఒక్కరు తమ కూతర్లను కొడుకుతో సమానంగా పెంచి, వాళ్లలో ఆటలు యందు ప్రవీణ్యం కనపరిస్తే, ప్రతి తండ్రి కూడా షైక్ మస్తాన్ లాగా ప్రోత్సహించాలి అని గుర్తు చేసారు. భద్రాచలం లో పుట్టి పెరిగి అంతర్జాతీయ స్థాయి లో రాణిస్తున్న గొంగడి త్రిషను వాళ్ళ నాన్న గారు జీవీ రామిరెడ్డి ఎలా తీర్చిదిద్దారో ఈ సందర్భంగా గుర్తు చేసారు. ఈ కార్యక్రమంలోపవర్ లిఫ్టింగ్ జిల్లా అధ్యక్షులు భోగాల శ్రీనివాస్ రెడ్డి, జనరల్ సెక్రెటరీ జివి రామిరెడ్డి, ( సిటీ స్టైల్ జిమ్ కోచ్ భద్రాచలం) వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ శివరామకృష్ణ ప్రసాద్ ( జీవన్ హాస్పిటల్) కోశాధికారి మహంతి వెంకట కృష్ణాజి ( సీనియర్ నేషనల్ పవర్ లిఫ్టర్) జిల్లా బాడీ బిల్డింగ్ అధ్యక్షులు టి వసంతరావు ( ప్రముఖ సీనియర్ న్యాయవాది) ఎస్.కె మస్తాన్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## "సీతారామచంద్ర స్వచ్ఛంద సేవా సంస్థ" ఆధ్వర్యంలో ఘనంగా జరిపిన బోనాల వేడుకలు....



రామగుండం (అక్టోబర్ 09 జనం రిపోర్టర్) : స్థానిక ఎల్బీనగర్ 32వ. డివిజన్ పాత సిపిఐ ఆఫీస్ ప్రాంగణంలో" శ్రీ సీతారామచంద్ర స్వచ్ఛంద సేవా సంస్థ" ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నటువంటి శ్రీ దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాల కార్యక్రమంలో భాగంగా అమ్మవారు మహాలక్ష్మి అవతారంలో దర్శనమిచ్చిన శుభ సందర్భంలో, " శ్రీ సీతారామచంద్ర స్వచ్ఛంద సేవా సంస్థ" వారు ఉదయం కుంకుమ పూజతో పాటు సాయంత్రం డప్పు చప్పులతో, బోనాలతో పూరవీధుల గుండా బయలుదేరి జవహర్ నగర్ లో ఉన్న అమ్మవారిని దర్శించుకున్న అనంతరం, తిరిగి మండపం చేరుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించి ఘనంగా వేడుకలు జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో "శ్రీ సీతారామచంద్ర స్వచ్ఛంద సేవా సంస్థ" వ్యవస్థాపక అధ్యక్షులు మాతంగి శివరాజ్, సంస్థ సభ్యుల మిట్టపల్లి అశోక్ ,చందా చంద్రమోహన్, చంద్రశేఖర్ ,తిప్పని తిరుపతి ,ఇంకా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాలు విజయవంతం చేశారు.

## విజ్ఞాన్స్‌లో ఘనంగా దాండియా ఉత్సవాలు.



పొన్నూరు (అక్టోబర్ 09 జనం రిపోర్టర్) : చేబ్రోలు మండలం వడ్లమూడిలోని విజ్ఞాన్స్ యూనివర్సిటీలో దసరా పండుగను పురస్కరించుకుని విద్యార్థులు దాండియా, బతుకమ్మ, గర్బా సంబరాలను బుధవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నలుగురిలో కలవలేకపోతున్నామకునే విద్యార్థులకు నవరాత్రుల్లో చేసే దాండియా, గర్బా నృత్యాలు కొత్త ఉత్సాహాన్ని అందిస్తాయన్నారు. స్నేహితులు, బంధువులతో కలిసి నృత్యం చేయడం, సంతోషంగా గడపడం వంటివన్నీ మీలో ఆత్మవిశ్వాసాన్ని నింపుతాయని విద్యార్థులకు తెలియజేశారు. మీరు ఎంచుకున్న నృత్యం ఏ రూపంలో ఉన్నా... అందరితో కలిసి ఆడుతూ, పాడుతూ ఉంటే మీలోనూ బృంద స్ఫూర్తి పెరుగుతుందన్నారు. ఈ విధంగా నృత్యాలు చేయడం వల్ల శరీరం మొత్తానికి వ్యాయామంతో పాటు, గుండెకు రక్త ప్రసరణ సక్రమంగా జరుగుతుందన్నారు. విద్యార్థులందరూ సంస్కృతి, సంప్రదాయాలను ఇదే విధంగా కొనసాగించాలన్నారు. ఆడపిల్లలు సల్లంగ బతకాలని కోరుతూ బతుకమ్మ పండుగకు ఆడపడుచులు ఊపిరిపోశారని విద్యార్థులకు తెలియజేశారు. కార్యక్రమంలో విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో విజ్ఞాన్స్ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కండక్టర్ రహీం సాహెబ్ కు దసరా పురస్కారం..



పొన్నూరు (అక్టోబర్ 09 జనం రిపోర్టర్) : ప్రతిభా మూర్తులకు ఉచిత సేవాభావంతో సమాజ అభివృద్ధికి తోడ్పాటు అందించే వారికి గౌరవ ప్రదంగా తమ ట్రస్టు విశిష్ట కళా రూపాలకు తమ తమ కళా నైపుణ్యం ఉన్న ఉత్తమ కళాకారుల గౌరవార్థం అవని వారధి చారిటబుల్ ట్రస్ట్ వారు దసరా ఉత్సవాలు -2024 ప్రకటించింది. పొన్నూరు పట్టణానికి చెందిన ఆర్టీసీ కండక్టర్ కవి గాయకుడు షేక్ రహీమ్ సాహెబ్ కు దసరా పురస్కారం -2024 హైదారాబాద్ లోని త్యాగరాయ గాన సభలో అవని వారధి చారిటబుల్ ట్రస్టు అధ్యక్షులు పి.నర్సింగ్ గౌడ్ మెమెంటో,దుస్సాలువతో ఘనం గా సన్మానించారు. ఈ కార్య క్రమం లో ట్రస్టు సెక్రటరీశ్రీమతి అర్చనా అగర్వాల్, జిహెచ్ యం సి కార్పొరేట్ అరుణ కుమారి, సావిత్రి భాయ్ పూలే ఫౌండేషన్ అధ్యక్షుడు గోపి బోయ , ఆంధ్ర,తెలంగాణా సాహితీ కవులు కళాకారులు పాల్గొన్నారు.

## రూ 1 కోటి 87 లక్షల 90 తొంబై వేల రూపాయల అంచనా వ్యయంతో గచ్చిబౌలి డివిజన్ ఆదర్శంగా తీర్చిదిద్దుతున్నాం.గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి..



రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి నియోజకవర్గం (అక్టోబర్ 09 జనం రిపోర్టర్) : శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలో రూ 1 కోటి 87 లక్షల 90 తొంబై వేల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి. మరియు శేరిలింగంపల్లి శాసన సభ్యులు ఆరెకపూడి గాంధీ. ముఖ్యఅతిథిలుగా పాల్గొని శంఖుస్థాపనలు చేశారు.మొదటగా రాయదుర్గం లో గల దర్గా నుండి పంచవటి కాలనీ నాలపై లో రూ.39.00 లక్షలతో బాక్స్ కల్వర్ట్ నిర్మాణం,గౌలిదొడ్డి,కేశవ నగర్ కాలనీ లో రూ.49.55 లక్షలతో సీసీ రోడ్లు,గోపనపల్లి వికర్ సెక్షన్ కాలనీ లో రూ.49.60 లక్షలతో లక్షలతో సీసీ రోడ్లు, గోపనపల్లి లో గల అవంతిక గోదావరి అపార్ట్మెంట్స్ లో రూ 49.75 లక్షలతో సీసీ రోడ్లు పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా కాలనీ వాసులు ఎంతో సంతోషం వ్యక్తం చేస్తూ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ని,మరియు శాసన సభ్యులు ఆరెకపూడి గాంధీ ని ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి. మాట్లాడుతూ మెరుగైన సౌకర్యాలు కల్పిస్తూ కాలనీలను అన్ని రంగాల్లో ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని చెప్పారు.సమస్యలను ఒక్కొకటిగా అధిగమిస్తూ శాశ్వత పరిష్కారం చూపుతున్నామని అన్నారు.అభివృద్ధి పనులకు నిధుల కొరత లేకుండా ఆదర్శవంతమైన గచ్చిబౌలి డివిజన్ ను తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. ప్రతీ బస్తీ, కాలనీల్లో



కోట్ల నిధులు వెచ్చించి మంచినీరు, రోడ్లు, కరెంటు వంటి సౌకర్యాలు కల్పిస్తున్నామని అన్నారు.భవిష్యత్తులో జనాభా పెరుగుదలను దృష్టిలో ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపర్చే దిశగా తమ చేస్తున్నామని అన్నారు. అదేవిధంగా మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తామని,ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా సుఖవంతమైన ప్రయాణానికి బాటలు వేస్తామని కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి. చెప్పడం జరిగినది.ఈ కార్యక్రమంలో గచ్చిబౌలి డివిజన్ పరిధి లోనీ రాష్ట్ర, జిల్లా, సీనియర్ నాయకులు,డివిజన్ నాయకులు , మహిళ నాయకులు ,మహిళ కార్యకర్తలు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు, జిహెచ్ఎంసి అధికారులు,అభిమానిలు,కాలనీ వాసులు స్థానిక నేతలు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు..

## పొలం పిలుస్తుంది



కాకుమాను (అక్టోబర్ 09 జనం రిపోర్టర్) : మండల పరిధిలోని కె బి పాలెం , చిన్నలింగాయపాలెం గ్రామాలలో పొలంపిలుస్తుంది కార్యక్రమం నిర్వహించినట్లు మండల వ్యవసాయాధికారి కె.కిరణ్మయి బుధవారం తెలిపారు. ఈ కార్యక్రమంలో పొన్నూరు ఏడిఏ రామకోటేశ్వరి పాల్గొని మాట్లాడుతూ జీవ శిలీంద్ర నాశిని సూడో మోనాస్, ట్రైకోడెర్మా విరిడి వాడకం గురంచి రైతులకు తెలియ చేశారు. మండల వ్యవసాయాధికారి కె.కిరణ్మయి మాట్లాడుతూ వరి పొలం లో అక్కడక్కడ ఆకు చుట్టు పూరుగు ఉందని గమనించి క్లోరిఫైరిఫాస్ 2 మిల్లిలీటర్లు లీటరు నీటికి లేదా ఇమిడాక్లోఫ్రిడ్ 1 మిల్లీలీటరు లీటరు నీటికి కలిపి మొత్తం 200 లీటర్లు ద్రావణం ఒక ఎకరానికి పిచికారి చేయాలని రైతులకు తెలియ చేసారు. యూరియా అవసరం అయినా రైతులకు మండల వ్యవసాయ అధికారి సొసైటీ ల ద్వారా అందజేస్తామని తెలియజేశారు . ఈ కార్యక్రమంలో ఏఈఓ శుభ నారాయణ, వి ఏ ఏ మేఘన సంధ్య , ఎం పి ఇ ఓ శివ ప్రసాద్ కేబి పాలెం సర్పంచ్ పెద్ది లక్ష్మి ,రవి మరియు గ్రామ నాయకులు కొత్తపల్లి శ్రీను, బండ్ల భాను ప్రసాద్ ఆయా గ్రామ రైతులు పాల్గొన్నారు.

## టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్న శాసన సభ్యులు సొంగ రోషన్ కుమార్



చింతలపూడి (అక్టోబర్ 09 జనం రిపోర్టర్) : ఏలూరు జిల్లా,చింతలపూడి మండలం రాఘవాపురం గ్రామంలో టిడిపి సభ్యత్వ నమోదు ప్రక్రియలో కార్యక్రమంలో,ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే రోషన్.... మండలంలో మొదటి సభ్యత్వ రెన్యూవల్ చేసుకున్న , నియోజకవర్గ మాజీ, కన్వీనర్ మాజీ చైర్మన్ జగ్గవరపు. ముత్తారెడ్డి రాష్ట్రంలో 5 నియోజకవర్గాలలో పైలెట్ ప్రాజెక్టుగా చింతలపూడి నియోజకవర్గం ఒకటి... టిడిపి సభ్యత్వం నమోదు ప్రక్రియ చింతలపూడి నియోజకవర్గం మొదటి స్థానంలో ఉండాలి సభ్యత్వ నమోదు ప్రక్రియను గ్రామ పార్టీ అధ్యక్షులు వేగవంతం చేయండి అని ఎమ్మెల్యే ఆదేశించారు..... ఈ కార్యక్రమంలో, మండల పార్టీ అధ్యక్షులు మాటూరి. వెంకటరామయ్య, రైతు అధ్యక్షులు గుత్తా. వెంకటేశ్వరరావు, శివాపురం ఎంపీటీసీ, రాజేంద్రకపూర్, తాళ్లూరి. చంద్రశేఖర్ రెడ్డి,కనుమత రెడ్డి రాజారెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు...



## హనుమంతునిపాడు మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలి

### ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన సిపియం

హనుమంతునిపాడు (అక్టోబర్ 09 జనం రిపోర్టర్) : కరువు మండలాల్లో ప్రకటనలో భాగంగా హనుమంతుడుపాడు మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్ట్ మండల నాయకులు బడుగు వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని కి బుధవారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. వర్షపాతాన్ని పరిశీలించిన పంట పొలాలు పరిశీలించిన ఆయన మండలంలో ఎక్కడా కూడా వ్యవసాయ పంటలు సకాలంలో సాగు జరగలేదని సరైన వర్షపాతం కూడా నమోదు కాలేదని తెలిపారు ఈ సంవత్సరం కాలంలో ఇంతవరకు ఏ ఒక్క చెరువుకు నీళ్లు వచ్చిన పరిస్థితి లేదని చెరువుల కింద సాగు ఎక్కడ జరగలేదని ప్రధానంగా నందనవనం హాజీపురం లాంటి పెద్ద చెరువుల కింద కూడా వ్యవసాయం ప్రారంభం కాలేదన్నారు. చెరువుల్లో నీళ్లు లేకపోవడం భూగర్భ జలాలు అడుగంటి వ్యవసాయ బోర్లలో సైతం సరేగానీలు లేకపోవడం వల్ల బోర్ల కింద వ్యవసాయం సాగు కూడా చేపట్టడం కష్టంగా మారిందన్నారు మండలంలో నిమ్మ సాగు కొనసాగుతున్నప్పటికీ అనేక గ్రామాలలో నిమ్మ తోటలు సైతం ఎండిపోయాయనని తెలిపారు. రైతుల రుణాలు రీ షెడ్యూలు చేయాలని వ్యవసాయ కూలీలకు ఉపాధి నిధులు సిమెంటు పనులకు కేటాయించకుండా కూలీలకు ఉపాధి కల్పించే పనులు చేపట్టాలని గ్రామాల్లో త్రాగునీటి సౌకర్యం కల్పించాలని మండలాన్ని ప్రత్యేక కరువు కింద కేటాయించి అభివృద్ధి నిధులు విడుదల చేయాలని ఈ నిధులు వ్యవసాయ కూలీలను రైతులను ఆదుకునే విధంగా కార్యచరణ ప్రణాళిక రూపొందించాలని విజ్ఞప్తి చేశారు

## ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా సేవా దృక్పథం తో పనిచేసి మంచి పేరు గడించాలి. గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి..



రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి నియోజకవర్గం (అక్టోబర్ 09 జనం రిపోర్టర్) : శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోనీ గోలిదొడ్డి మెయిన్ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన 'రాహుల్ ఫార్మసీ మరియు పాలీ క్లినిక్ ను 'ఈ రోజు చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు శ్రీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి. తో కలిసి ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించిన గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి.ఈ సందర్భంగా హాస్పిటల్ యాజమాన్యం పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి.కి మరియు గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి.కి పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. అనంతరం చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి. మాట్లాడుతూ ప్రజలకు సేవ చేయాలనే లక్ష్యంగా హాస్పిటల్స్ పనిచేయాలని అన్నారు. తదంతరం గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ సేవా దృక్పథంతో మంచి వైద్యాన్ని అందుబాటు ధరలో అందిస్తూ పేరు గడించాలన్నారు. సామాన్య ప్రజలకు అందుబాటులో ఉండేవిధంగా అధునాతన హంగులతో ఈ రాహుల్ ఫార్మసీ మరియు పాలీ క్లినిక్ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్స్ రాహుల్, నీలిమ, విద్య యాదవ్, నితిన్ యాదవ్, రాజేంద్ర, గోపాల కృష్ణ , మల్లికార్జున, ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు కాలనీ వాసులు,స్థానిక నేతలు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు..

# ప్రతి ఒక్కరైతు తన పంట పొలాన్ని ఈకేవైసీ చేయించుకోవాలి



రేపల్లె (అక్టోబర్ 09 జనం రిపోర్టర్) : ప్రతి రైతు తన పంట పొలాన్ని ఈ కేవైసీ తప్పనిసరిగా చేయించుకోవాలని వ్యవసాయ శాఖ అధికారి ఆర్ విజయబాబు తెలియజేశారు . బుధవారం మండలంలోని అరవపల్లి .నల్లూరు గ్రామాల్లో పొలం పిలుస్తుంది రా కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ అధికారి విజయబాబు మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం ద్వారా తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులను సాధించవచ్చు అన్నారు ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన కల్పించేందుకు రైతు భరోసా కేంద్రాల వద్ద శిక్షణ తరగతులు నిర్వహిస్తామన్నారు రైతులకు సాంకేతిక పరిజ్ఞానం అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు వ్యవసాయ అనుబంధ పథకాలను పక్కాగా అమలు చేసేందుకు చర్యలు చేపట్టడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో రైతుల వీ ఎ ఎ లు సుమంత్ డి అమూల్య పాల్గొన్నారు

# కార్మికుల కుటుంబాలు సంతోషంగా ఉండాలి

## పారిశుద్ధ్య కార్మికులకు చీరలను పంచిన రవీందర్ యాదవ్..



రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి నియోజకవర్గం, (అక్టోబర్ 09 జనం రిపోర్టర్) : బతుకమ్మ, దసరా సందర్భంగా ఉచితంగా అంజేసినట్లు వెల్లడి.సేవా కార్యక్రమాల్లో ముందుంటున్న రవీందర్ యాదవ్. కేసీఆర్ పాలనలో స్వర్ణయుగం.. కాంగ్రెస్ పాలనలో విధ్వంసం.బతుకమ్మ చీరలను ఇవ్వకపోవడంపై కాంగ్రెస్ ప్రభుత్వంను నిలదీత.రేవంత్ రెడ్డి పాలనలో అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నరు – రవీందర్ యాదవ్. సమాజం బాగుండాలని శ్రమించే పారిశుద్ధ్య కార్మికులు తెలంగాణ అతిపెద్ద పండుగ బతుకమ్మ, దసరాను సంతోషం జరుపుకోవాలని భారాస సీనియర్ నేత రవీందర్ యాదవ్ అన్నారు. బతుకమ్మ పండుగ సందర్భంగా స్థానికంగా ఉన్న పలువురు పారిశుద్ధ్య మహిళా కార్మికులకు ఉచితంగా చీరలను అందజేశారు. హైదరాబాద్ ప్రజలు సంతోషంగా ఉంటున్నారంటే దాని వెనుక పారిశుద్ధ్య కార్మికుల కష్టం ఎంతో ఉందని కొనియాడారు. కార్మికులకు గత ప్రభుత్వ పాలనలో కేసీఆర్ అండగా నిలిచారన్నారు. వారికి ప్రభుత్వం తరుపున సహాయ సహకారాలు అందించి ఉన్నతంగా ఉంచే ప్రయత్నం చేశారని రవీందర్ యాదవ్ అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి పాలనలో కార్మికులే కాదు సకల జనులు ఇబ్బందులు పడుతున్నారని మండిపడ్డారు. గెలువక ముందు ఓ మాట.. గెలిచాక మరో మాట అన్నట్లుగా కాంగ్రెస్ నేతల తీరు ఉందని ఎద్దేవా చేశారు. మూసీ పేరుతో ఎంతో మంది పేదల పొట్టగొడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. భారాస వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నాయకత్వంలో హైదరాబాద్ ను ప్రపంచ నగరంగా మారిస్తే .. నేడు కాంగ్రెస్ పార్టీ విధ్వంసం చేస్తూ అరాచకపాలనను కొనసాగిస్తుందన్నారు. ప్రతి ఏటా భారాస ప్రభుత్వం బతుకమ్మ చీరలను అందజేసిందన్నారు. మహిళలకు ప్రభుత్వం తరుపున చిన్న కానుకగా కేసీఆర్ ఇచ్చారన్నారు. పేద వర్గాల జీవితాల్లో పండుగ నాడు వెలుగులు నింపేలా కేసీఆర్ పాలన ఉండేదని గుర్తు చేసుకున్నారు. కానీ నేడు కాంగ్రెస్ ప్రభుత్వం సామాన్య ప్రజలను గాలికి వదిలేసిందని రవీందర్ యాదవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు..

# పోలవరం మండలంలో భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం



పోలవరం (అక్టోబర్ 09 జనం రిపోర్టర్) : ఏలూరు జిల్లా పోలవరం మండలంలో భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం మరియు జాయినింగ్ కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు చౌటపల్లి విక్రమ్ కిషోర్ రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షులు శ్రీమతి బొల్లిన నిర్మల కిషోర్ జిల్లా సభ్యత్వ ప్రముఖ్ శ్రీమతి శరణాల మాలతీ రాణి జిల్లా జనరల్ సెక్రెటరీ శ్రీ కట్ట సత్యనారాయణ నగరపాటి



సత్యనారాయణ పార్లమెంట్ ఇంచార్జ్ కృష్ణ ప్రసాద్ పోలవరం ఎంపీటీసీ సోమరతి అనిత జిల్లా ఎస్టీ మోర్చా అధ్యక్షులు వంకా కాంచన మాల జిల్లా మహిళా కార్యవర్గ సభ్యురాలు అయినటువంటి ఫీ.వర్ లక్ష్మి రాష్ట్ర ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యులు మూడేపల్లి నాగు జిల్లా కార్యవర్గ సభ్యులు గ్రంధి బాలకృష్ణ కిసాన్ మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యులు కర్రీ బండి రఘువీర ప్రభాకర్ మండల ప్రధాన కార్యదర్శి అల్లాడి ఈశ్వరరావు మైనార్టీ మోక్ష అధ్యక్షులు ఎస్కే బాబ్జి ఎస్సీ మోక్ష అధ్యక్షులు వెన్న రమేష్ ఉపాధ్యక్షులు పోసుబాబు బీసీ మోక్ష అధ్యక్షులు ఎల్లా వెంకటేశ్వరరావు వైస్ ప్రెసిడెంట్ కొమ్మురాజు నాగేశ్వరరావు గారుసీనియర్ నాయకులు రంబ రంబ సత్యనారాయణ ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగినది

# వాహనాలు తనిఖీచేసిన ఎస్సై మాధవరావు



కనిగిరి (అక్టోబర్ 09 జనం రిపోర్టర్) : హనుమంతునిపాడు మండలం కంభం –వేములపాడు క్రాస్ రోడ్డు వద్ద పలు వాహనాలను బుధువారం స్థానిక ఎస్సై కే. మాధవరావు తనిఖీ చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ వాహనాలకు ప్రభుత్వ అధికారులు ఇచ్చిన పత్రాలు, డ్రైవర్లకు డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరిగా ఉండాలని లేనియాడల వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు. ముందుగా హనుమంతునిపాడు గ్రామం ప్రజలకు సైబర్ మోసాలపై అవగాహణ కలిపించారు. అంతే కాకుండ రోడ్డు ప్రమాదాలు జరగకుండా వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సైతోపాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# 11 వరకు దరఖాస్తులు స్వీకరించబడును: ఎక్సైజ్ సీఐ రమేష్.



పొన్నూరు (అక్టోబర్ 09 జనం రిపోర్టర్) : ఏపీలో మద్యం దుకాణాల లైసెన్సులకు దరఖాస్తుల స్వీకరణ పై ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుందని పొన్నూరు ఎక్సైజ్ ప్రొహిబిషన్ సీఐ రమేష్ బాబు అన్నారు. బుధవారం కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. ఇవాల్టితో దరఖాస్తుల గడువు పూర్తి కానుండగా 11 వ తారీకు వరకు గడువు పొడిగించినట్లు తెలిపారు. పొన్నూరు ఎక్సైజ్ పరిధిలోని 12 షాపులకు 11 వ తారీకు వరకు ఆన్లైన్ ఆఫ్ లైన్ లో దరఖాస్తులు స్వీకరించబడునని తెలిపారు.

# గ్రామాల అభివృద్ధిలో ఉప సర్పంచులు వార్డు మెంబర్లు భాగస్వాములు కావాలి




రేపల్లె (అక్టోబర్ 09 జనం రిపోర్టర్) : పంచాయతీ అభివృద్ధిలో ఉప సర్పంచులు వార్డు మెంబర్లు తప్పనిసరిగా భాగస్వాములు కావాలని ఎంపీడీవో శోభరాణి అన్నారు. బుధవారం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఉపసర్పంచులకు వార్డు మెంబర్లకు పంచాయతీ అభివృద్ధిపై అవగాహన కార్యక్రమం మూడు రోజుకు చేరింది. ఈ సందర్భంగా ఆ మాట్లాడుతూ గ్రామ పంచాయతీకి వచ్చే నిధులు సత్రంగా అమలయేల ప్రతి ఒక్క నాయకుడు భాగస్వాములు కావాలన్నా. గ్రామాభివృద్ధికి ప్రాధాన్యత క్రమంలో నిధులు ఖర్చు చేయాల్సి ఉంటుందన్నారు. ఎవరికి ఇష్టం వచ్చినట్లు వారు ఖర్చు చేస్తే ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. గ్రామాల అభివృద్ధికి రహదారుల నిర్మాణానికి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులను గ్రామాల్లో అధికంగా చేస్తే మెటీరియల్ కాంపోనెంట్ ద్వారా సిసి రహదారులు నిర్మించుకోవచ్చునా అన్నారు గ్రామంలో పది లక్షల రూపాయలు విలువైన ఎన్ఆర్ఈజీఎస్ పనులు చేస్తే దానిలో 40% మెటీరియల్ కాంపౌండ్ ద్వారా సిసి రహదారులను నిర్మించుకోవచ్చునని తెలియజేశారు వార్డు మెంబర్లు ఉపసర్పంచి సర్పంచులు గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ పనులు అధికంగా చేసేలా చర్యలు చేపట్టాలన్నారు ఏమైనా అవసరమైతే తనకు ఫోన్ చేయవచ్చునని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఈఓపిఆర్డి, గ్రేడ్ వన్ కార్యదర్శి దాసరి శ్రీనివాసరావు పాల్గొన్నారు

# కూటమి నేతల దాడులలో గాయపడిన వారికి ఆర్థిక సాయం



రేపల్లె (అక్టోబర్ 09 జనం రిపోర్టర్) : నిజాంపట్నం మండలం కల్లిపాలెం గ్రామపంచాయతీ పరిధిలో కూటమినేతల దాడుల్లో గాయపడిన కుటుంబాలకు మన ప్రియతమ నేత రేపల్లె నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్ డాక్టర్ ఈ ఊరి గణేష్ పరామర్శ చేశారు ఇక్కడ జరిగిన సంఘటనలను మన అధినేత ప్రియతమ నేత వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి గారి దృష్టికి తీసుకెళ్లినట్లు ఆయన తెలియజేశారు జగన్మోహన్ రెడ్డి గారు తక్షణం ఆ కుటుంబాలకు నా తరఫున 50,000 చొప్పున మూడు కుటుంబాలకు లక్షన్నర డాక్టర్ గణేష్ గారి చేత పంపడం జరిగింది ఆ కుటుంబాలకు మనోధైర్యం కల్పించండి నేనున్నానని చెప్పండి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని ఆ కుటుంబాలకు చెప్పమని గణేష్ గారిని పంపినారు ఈ సందర్భంగా జగన్మోహన్ రెడ్డి గారు పంపిన 50 వేల రూపాయలు మూడు చెక్కులను మూడు కుటుంబాలకు అందజేశారు బాధితుల్లో కట్టుపల్లి కిషోర్, మేడికొండ నాగేంద్రబాబు, పరిష శ్రీనివాసరావు చెక్కులు అందుకున్న వారిలో ఉన్నారు ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు కాశీ ప్రభాకర్ రావు , జి రాజశేఖర్, పీట నాగేశ్వరరావు, బొర్రా నాంచారయ్య, కేసర్ నాగేశ్వరరావు, బగ్గా రెడ్డి , రవి రెడ్డి, సుబ్బారెడ్డి, వంగర వెంకటేశ్వరరావు మొదలగు వారు పాల్గొన్నారు

# మద్యం షాపులకు 71 దరఖాస్తులు నమోదు

## మద్యలో షాపులకు దరఖాస్తు చేసుకునేందుకు ఈ నెల 11వ తేదీ వరకు గడువు పెంపు



రేపల్లె (అక్టోబర్ 09 జనం రిపోర్టర్) : మద్యం షాపులకు రాష్ట్ర ప్రభుత్వం దరఖాస్తు చేసుకునేందుకు ఈ ఈనెల 11వ తేదీ సాయంత్రం ఏడు గంటల వరకు సమయం కేటాయించిందని స్థానిక ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ సీఐ దివాకర్ తెలియజేశారు. బుధవారం ఆయన మాట్లాడుతూ రేపల్లె రేపల్లె రూరల్ భట్టిప్రోలు చెరువుపల్లి మండలాలకు సంబంధించి ఇప్పటివరకు 71 దరఖాస్తులు మద్యం షాపుల కొరకు వచ్చాయని తెలియజేశారు. ఈనెల 14వ తేదీన దరఖాస్తులను లాటరీ పద్ధతిలో తీసి షాపులను జిల్లా కలెక్టర్ కేటాయిస్తారని 16వ తేదీ నుండి నూతన మద్యం షాపులు తెరుచుకునే అవకాశం కలుగుతుందని ఆయన తెలియజేశారు.

# అత్యవసరంగా రక్తం అవసరం అయితే వెబ్ సైట్ ను శోధించాలి - జిల్లా కలక్టర్ ఆదర్శ్ సురబి



అమరచింత వనపర్తి జిల్లా (అక్టోబర్ 09 జనం రిపోర్టర్) : జిల్లాలో రక్తదాన శిబిరాలు, అవగాహన సదస్సులు నిర్వహించి రక్త నిల్వలకు కొదవ లేకుండా చూసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. గురువారం కలక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలక్టర్ అధ్యక్షతన రెడ్ క్రాస్ సమావేశం నిర్వహించారు. జిల్లాలో అత్యవసరంగా రక్తం అవసరం వచ్చినప్పుడు ఇబ్బందులు లేకుండా అన్ని రకాల గ్రూప్ ల యూనిట్లు అందుబాటులో ఉండే విధంగా చూసుకోవాలనీ సూచించారు. జిల్లాలో అత్యవసరంగా రక్తం అవసరం అయితే వెబ్ సైట్ ను సంప్రదించాలని సూచించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. జయచంద్ర మోహన్, డా . చైతన్య, రెడ్ క్రాస్ సొసైటీ వైస్ చైర్మన్ సయ్యద్ కలం పాషా, జిల్లా కోఆర్డినేటర్ ఆర్. రాజేందర్ కుమార్, కార్యదర్శి కృష్ణ సాగర్, సభ్యులు యాదగిరి, తిర్మలేష్, ఎన్.జి. ఒ తరపున చిన్నమ్మ థామస్ తదితరులు పాల్గొన్నారు.

# సి.సి రోడ్డు డ్రైనేజీల నిర్మాణం కోసం శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



హసన్ పర్తి మండలం (అక్టోబర్ 09 జనం రిపోర్టర్) : గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 3వ డివిజన్ పరిధిలోని పైడిపల్లి గ్రామం నందు సుమారు 50 లక్షల రూపాయల వ్యయంతో సి. సి రోడ్డు మరియు డ్రైనేజీల నిర్మాణం కోసం నేడు శంకుస్థాపన చేసిన వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు

### అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ

ఈ రోడ్డు కోసం ఎవరు ఎన్ని ఆటంకాలు ఎదురైనా 80 ఫీట్ల రోడ్డును వేయించి అలాగే రోడ్డు మార్గంలో ఇండ్లు కోలిపోతున్న వారికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయిస్తాను.ఎవరు అధైర్య పడవద్దని ప్రతిపక్షాల వారి మాటలు నమ్మి మోసపోవద్దని ప్రతి ఒక్కరిని ఆదుకునే ప్రభుత్వం మన ప్రజా ప్రభుత్వం మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని అన్నారు. అలాగే ఇల్లు లేని నిరుపేదల కోసం ప్రభుత్వం 3500 ఇండ్లు కేటాయించగా సిఎం రేవంత్ రెడ్డి నా నియోజకవర్గం దళిత నియోజకవర్గం అని చెప్పి 5000 వేల ఇండ్ల మంజూరు చేయాలని అని కోరాను. అలాగే మీకు ఏ సమస్య ఉన్న నా డయల్ యువర్ ఎమ్మెల్యే టోల్ ఫ్రీ నెంబర్ 8096107107 కి ఫోన్ చేసి మీ సమస్య తెలియజేసే వారు పరిష్కార దిశగా ముందుకు తీసుకువెళ్తారు. అనంతరం దేవి నవరాత్రుల సందర్భంగా అమ్మవారి విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. అనంతరం కమ్మిటి సభ్యులు ఎమ్మెల్యేని శాలువాతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ జన్ను శీభరాణి – అనిల్ కుమార్, తో పాటు ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నర్వ మండల కాంగ్రెస్ అధ్యక్షుడిపై మంత్రి పొన్నంకు కార్యకర్తల ఫిర్యాదు



అమరచింత వనపర్తి జిల్లా (అక్టోబర్ 09 జనం రిపోర్టర్) : నర్వ మండల కాంగ్రెస్ అధ్యక్షుడి వ్యవహారంపై పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు నర్వ మండల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు హైదరాబాదులోని గాంధీభవన్ లో ఫిర్యాదు చేశారు. మాజీ ఎంపీటీసీ అడ్వకేట్ ఎంపీటీసీల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పసుల నీరజ్ మండల కేంద్ర అధ్యక్షులు వావిళ్ళ వెంకటేశ్వర్ రెడ్డి తో పాటు 100 మంది కార్యకర్తలు పొన్నం ప్రభాకర్ ను కలిశారు. మండలంలో అధ్యక్ష పదవి అడ్డుపెట్టుకొని స్థానిక పోలీస్ స్టేషన్ లో, అలాగే భూ వివాదంలో తలదూర్చి పార్టీకి చెడ్డ పేరు చేస్తున్నారని పొన్నంతో ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ విజయం కోసం కష్టపడ్డ కార్యకర్తలను విస్మరిస్తున్నారని తెలిపారు. మండల కాంగ్రెస్ అధ్యక్షునిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మండలంలో కాంగ్రెస్ పార్టీ పరిస్థితి ఆయన వల్ల పూర్తిగా క్షీణించిపోతుందని దీనిపై అధిష్టానం వెంటనే చర్యలు తీసుకోవాలని లేదంటే పార్టీ మరింత క్షీణిస్తుందని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీలో అంతర్గత సమస్యలను తప్పకుండా పరిష్కరిస్తామని మండలంలో ఏ ఒక్క పార్టీ కార్యకర్తకు నష్టం కలగకుండా అధిష్టానం అన్ని చర్యలు తీసుకుంటుందని అధ్యక్షులు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హామీ ఇచ్చినట్లు నీరజ్ తెలిపారు. కాంగ్రెస్ అధిష్టానాన్ని కలిసిన వారిలో సతీష్ గౌడు, మలేష్ యాదవ్, మహేందర్ గౌడ్, రామన్ గౌడు, సత్యారెడ్డి, లక్ష్మణ్ గౌడ్, ఉమాపతి, రామలింగం, తో పాటు 100 మంది కార్యకర్తలు ఉన్నారు.

# గజారోహణంపై శ్రీనివాసుని గ్రామోత్సవం



నార్పల (అక్టోబర్ 09 జనం రిపోర్టర్) : మండల కేంద్రంలో వెలసిన శ్రీ చక్ర శ్రీనివాసుని బ్రహ్మోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. శ్రీ చక్ర శ్రీనివాసుని బ్రహ్మోత్సవాల్లో భాగంగా 6వ రోజు శ్రీ చక్ర శ్రీనివాసుడు గజారోహణంపై భక్తాదులకు దర్శనం భాగ్యం కలిగించారు. మంగళ వాయిద్యాలతో, చిన్నారి బాలికల కోలాట నృత్యాలతో గ్రామోత్సవం నిర్వహించారు. భక్తజనులు శ్రీనివాసునికి భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో శ్రీ చక్ర శ్రీనివాసుని భక్తమండలి సభ్యులు గ్రామోత్సవ రథాన్ని లాగారు.

# 36 లక్షల వ్యయంతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే బండారు శ్రావణి అభివృద్ధిని పరుగులు పెట్టిద్దాం



నార్పల (అక్టోబర్ 09 జనం రిపోర్టర్) : నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో అగ్రభాగాన నిలుపుదామని ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ పేర్కొన్నారు. గత ప్రభుత్వ పాలనలో అభివృద్ధి జాడ కనిపించకుండా పోయిందని తెలిపారు. మండల కేంద్రంలోని హిందూ స్మశాన వాటిక సౌకర్యార్థం తో పాటు సమీప కాలనీలకు మంచి రహదారి నిర్మాణానికి పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా 36 లక్షల నిర్మాణ వ్యయంతో సిసి రోడ్డు, పనులకు నిర్మాణానికి టిడిపి జిల్లా నాయకులు ఆలం వెంకట్ నరసా నాయుడు, టిడిపి, జనసేన, బిజెపి శ్రేణులతో కలిసి భూమి పూజను బుధవారం నిర్వహించారు. మండల కేంద్రంలో అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవ కార్యక్రమాలకు హాజరైన ఎమ్మెల్యే బండారు శ్రావణి కి టిడిపి, జనసేన పార్టీ శ్రేణులు ఘనంగా స్వాగతం పలికాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు శ్రావణి మాట్లాడారు.. ప్రజా సమస్యలు తమ దృష్టికి తీసుకురావాలని ప్రజలతో కలిసి పనిచేయడానికి సిద్ధంగా ఉన్నానని ఎమ్మెల్యే బండారు శ్రావణి తెలిపారు. ఈ కార్యక్రమానికి టిడిపి జిల్లా నాయకులు ఆలం వెంకట్ నరసా నాయుడు, సర్పంచ్ సుప్రియ, ఎంపీపీ నాగేశ్వరరావు, జిల్లా పరిషత్ ఉపాధ్యక్షురాలు వేదాంతం నాగరత్నమ్మ, టిడిపి మండల నాయకులు మదమంచి ప్రతాప్ చౌదరి, జనసేన పార్టీ మండల కన్వీనర్ గంజికుంట



రామకృష్ణ, తుపాకుల భాస్కర్, మైనారిటీ జిల్లా నాయకులు గూగూడు జాఫర్ వలి, గూగూడు మాజీ ఎంపీటీసీ సభ్యులు రాజన్న, గవ్వల శివ, ఈడిగా గండ్లూరి శ్రీధర్, దళిత నాయకులు చిన్న ఆంజనేయులు, సీఐ కౌలుట్లయ్య, ఎంపీడీవో గంగావతి, డిప్యూటీ తహసిల్దార్ శ్రీనివాసమూర్తి, ఏఎస్ఐ నాగరాజు, వీఆర్వో శివరాం, సచివాలయ సిబ్బంది, మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన టిడిపి శ్రేణులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# బెక్కరపల్లి వాసికి ఐదు ప్రభుత్వ ఉద్యోగాలు



అమరచింత వనపర్తి జిల్లా (అక్టోబర్ 09 జనం రిపోర్టర్) : ఒకేసారి ఐదు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించి సత్తా చాటాడు. నారాయణపేట జిల్లా నర్వ మండలం బెక్కరపల్లి వాసి సందీప్ రెడ్డి. కోర్టులో ఎఫ్ఏ ఉద్యోగం, ఇటీవల ప్రకటించిన గురుకుల ఫలితాల్లో టిజిటి, పిజిటి ఉద్యోగాలు, గ్రూప్–4 లో ఉద్యోగం సోమవారం ప్రకటించిన డీఎస్సీ ఫలితాల్లో ఏకంగా స్కూల్ అసిస్టెంట్ సోషల్ కు ఎంపికయ్యాడు. ఒకేసారి ఐదు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన సందీప్ రెడ్డిని గ్రామ విద్యాభిమానులు ప్రజలు ప్రజాప్రతినిధులు అభినందనలు తెలిపారు.

# ములుకుదురులో పొలం పిలుస్తుంది కార్యక్రమం.



పొన్నూరు (అక్టోబర్ 09 జనం రిపోర్టర్) : గుంటూరు జిల్లా,పొన్నూరు మండలం ములుకుదురు గ్రామంలో బుధవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో రైతు విభాగ కార్యదర్శి బోర్రు రామారావు మాట్లాడుతూ వరి పైరు పొట్ట దశలో ఉన్నప్పుడు 20 నుంచి 25 కేజీల పొటాష్ తో పాటు 30 కేజీల యూరియాను కలిపి చల్లాలని సూచించారు. రైతులు యాజమాన్య పద్ధతిని పాటిస్తే అధిక దిగుబడులు పొందవచ్చని ఏవో దేగల వెంకట్రామయ్య సూచించారు. గ్రామ రైతులు, ఆర్ బి కే సిబ్బంది పాల్గొన్నారు.

# పంచాయతీల ఆర్థిక వ్యవహారాలపై అవగాహన ఉండాలి.



మొగల్తూరు, (అక్టోబర్ 09 జనం రిపోర్టర్) :పంచాయతీ ఆర్థిక వ్యవహారాలపై వార్డు సభ్యులకు అవగాహన ఉండాలని ఎంపీడీవో సిహెచ్ త్రిశూల పాణి సూచించారు. రాష్ట్రీయ గ్రామ స్వరాజ్ అభియాన్ వార్షిక కార్యచరణ ప్రణా శ్రీకల్లో భాగంగా స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన శిక్షణా కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రతీ గ్రామ పంచాయతీ నుండి ఉప సర్పంచ్, ఇద్దరు వార్డు సభ్యులకు ఏర్పాటు చేసిన రెండు రోజుల శిక్షణా కార్యక్రమం బుధవారంతో ముగిసింది. ఈసందర్భంగా ఎం పీడీవో మాట్లాడుతూ పంచాయతీకి సంబందించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాల వివరాలను క్షుణంగా తెలుసుకోవాలన్నారు. గ్రామ పంచాయతీ అనుమతిని కోరుతూ ధరఖాస్తు చేసుకున్న భవన నిర్మాణాల వివరాలు, పంచాయతీల ఆస్థులు, వాటి పరీక్షక్షణ తది తర విషయాలపై వార్డు సభ్యులు, ఉప సర్పంచ్లు పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ సందర్భంగా రెండు రోజులు శిక్షణ పూర్తి చేసుకున్న వార్డు సభ్యులు, ఉప సర్పంచ్లకు సర్టిఫికె ట్లు అందించడంతో పాటు వారితో గ్రూప్ పోటో దిగారు.

# సరస్వతీదేవిగా అమ్మవారు.



మొగల్తూరు, **(అక్టోబర్ 09 జనం రిపోర్టర్) :** దేవీ శరన్నవరాత్రి వేడుకల్లో భాగంగా బుధవారం అమ్మవారిని సర్వస్వతీదేవిగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండలంలోని దుర్గాదేవి ఆలయాలతో పాట్లు వివిధ కూడళ్ళల్లో నిలబె ట్టిన అమ్మవార్లను అలంకరించి చిన్నారులకు అక్షరాభ్యాసాలు నిర్వహించి పుస్తకాలు, పలక్షలు, పెన్సిళ్లు. పెన్నులు పంచారు. మొగల్తూరు కెనాల్ రోడ్డు ఆలయం. పార్వతీదేవి ఆలయం. భవానీ కాలనీ దుర్గమ్మ ఆలయం, కుక్కల వారి తోటలో కోళ్లదుర్గాప్రసాద్ దుర్గ దంపతులు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు,కోట్ల, పడమటిపాలెం, ముత్యాలపల్లి గ్రామాల్లో అమ్మవార్లకు పూజలు నిర్వహించారు. పేర్లు పాలెం రజకుల పేటల్లో దుర్గమ్మ అమ్మవారికి సముద్రం నుండి 54 కలశాలతో జల్లాలను ఊరేగింపుగా మహిళలు తీసుకువచ్చి కలశ పూజ అభిషేకాలు నిర్వహించారు. మొగ్గలూరు కోట్ల వద్ద శరన్నవరాత్రి వే దుక్లలు నిర్వహించి మహిళ్లలు, బాలికలకు ముగ్గులు పోటీలు నిర్వహించారు.

## పట్టాలిచ్చిన వారికి పొజిషన్ చూపించాలీ సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జబ్బార్



అమరచింత వనపర్తి జిల్లా **(అక్టోబర్ 09 జనం రిపోర్టర్) :** ఆత్మకూరు మండల కేంద్రంలో 2008లో సర్వే నంబర్ 281/2నుండి 288/2 వరకు 16 ఎకరాల స్థలాన్ని పేదలకు 12 00 పట్టాలు ఇచ్చారని వారికి స్థలాలు చూపించాలని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి కి బుధవారం సిపిఎం నాయకులు మెమోరాండం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి జబ్బర్ మాట్లాడుతూ పొజిషన్ చూయించాలని ఆత్మకూర్ టౌన్ లో ఇంటికి హద్దులు కట్టలేక చాలా ఇబ్బందులు పడుతున్నారని వారికి పొజిషన్ చూయించి పేదలకు న్యాయం చేయాలని అన్నారు. ఇండ్ల స్థలాల కోసం అనేకమార్లు అధికారులను అడగడం జరిగిందని. ఈ విషయంపై పేదలకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి .రాజు సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జిఎస్ గోపి భారతీయుడు రాములు సామెల్ వెంకటేష్ కృష్ణయ్య మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## తెలంగాణ శాసనమండలి చీఫ్ విప్ గా బాధ్యతలు స్వీకరించిన ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలిపి సత్కరించిన చేవెళ్ల అసెంబ్లీ ఇంచార్జ్ పామెన భీమ్ భరత్..!!

వికారాబాద్ జిల్లా ప్రతినిధి**(అక్టోబర్ 09 జనం రిపోర్టర్) :** తెలంగాణ శాసనమండలి చీఫ్ విప్ గా మాజీ మంత్రి రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి ని నియమిస్తున్నట్లు అక్టోబర్ 4 న సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం అందుకు సంబంధించి ఉత్తర్వులను కూడా జారి చేసింది దీంతో ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డి ఇవాళ ఉదయం 10:30 కి శాసన మండలి లోని తన ఛాంబర్ లో చీఫ్ విప్ గా బాధ్యతలు స్వీకరించారు.. ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపిన భీమ్ భరత్ మరియు వీరితో పాటుగా పాల్గొన్న చేవెళ్ల నియోజకవర్గం అన్ని మండలాల సీనియర్ నాయకులు, అధ్యక్షులు , కౌన్సిలర్లు , మాజీ సర్పంచులు, కార్యకర్తలు అభిమా నులు పాల్గొన్నారు.

## నగరపాలక సంస్థలోని పనిచేస్తున్న ఔట్ సోర్స్, పారిశుద్ధ్య సిబ్బందికి, వస్తువుల పంపిణీ....



రామగుండం **(అక్టోబర్ 09 జనం రిపోర్టర్) :**రామగుండం నగర పాలక సంస్థ లో పని చేస్తున్న ఔట్ సోర్స్ పారిశుద్ధ్య కార్మికులకు బుధవారం పాద రక్షలు,కొబ్బరి నూనె ,సబ్బులు,బెల్లం మేయర్ బంగి అనిల్ కుమార్,పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ),కమిషనర్ ( ఎఫ్ ఎ సి ) అరుణశ్రీ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ సెక్రెటరీ రాజు,హెల్త్ అసిస్టెంట్ సునీల్ రాథోడ్ . ఎన్విరాన్మెంట్ ఇంజనీర్, మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

## సరస్వతి దేవి అలంకారంలో దర్శనమిచ్చిన శ్రీ వాసవి మాత



నందలూరు, **(అక్టోబర్ 09 జనం రిపోర్టర్) :** మండలంలోని నాగిరెడ్డిపల్లి గ్రామంలో వెలిసిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా 7 వ రోజు బుధవారం సరస్వతి దేవి అలంకారంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి భక్తులకు దర్శనమిచ్చారు.సాయంత్రం మహిళలు సహస్రనామ కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని తమ మొక్కలను తీర్చుకున్నారు. అనంతరం ఆలయ నిర్వాహకులు తీర్థప్రసాదాలను అందజేశారు.

### ఘనంగా బింద సేవ



కన్యకా పరమేశ్వరి దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా బుధవారం ఉదయం బింద సేవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఆర్యవైశ్య యువకులు బిందెను తలపై ఎత్తుకొని శరభలు పాడుకుంటూ ఆర్యవైశ్యుల ఇంటింటికి వెళ్లి పూజలు అందుకొని తిరిగి కన్యకా పరమేశ్వరి ఆలయానికి చేరుకున్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్ష, కార్యదర్శులు యంబలూరు నరసింహస్వామి, మాకం వెంకట కుమార్, చలపాటి నరసింహ శ్రేష్ఠి, సెక్రెటరీ గెలివి నాగ సురేంద్ర కుమార్, సంయుక్త కార్యదర్శులు యంబలూరు నరసింహ ప్రసాద్, మంచి కంటి నారాయణ, వల్లంకొండు చంద్రశేఖర్, ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్ష, ఉపాధ్యక్షులు భూపాలం సునీల్, కుమార్, ఆర్యవైశ్య సంఘ సభ్యులు

## సుదర్శన హెూమంలో పాల్గొన్న ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ కుటుంబం....



రామగుండం **(అక్టోబర్ 09 జనం రిపోర్టర్) :** రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ మనాలి ఠాకూర్ దంపతులు రామగుండం ప్రాంత ప్రజల సుభిక్షార్థం, వారు ఎల్లప్పుడూ సుఖ సంతోషాలతో అష్ట ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆ దేవదేవుని ప్రార్థిస్తూ, రామగుండం ప్రాంతం మరింత అభివృద్ధి చేసే శక్తిని ఆ భగవంతుడు ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ కి ఇవ్వాలని బుదవారం రామగుండం శాసనసభ్యులు మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ కుటుంబ సమేతంగా సుదర్శన హెూమం లో పాల్గొనడం జరిగింది.

# గిరిజనుల భూములు ఆక్రమించిన అపర్ణ.. కన్స్ట్రక్షన్ యాజమాన్యంపై క్రిమినల్ కేసులు పెట్టాలి..!!

సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య డిమాండ్..!!

వికారాబాద్ జిల్లా ప్రతినిధి చేవెళ్ల **(అక్టోబర్ 09 జనం రిపోర్టర్) :**శంకరపల్లి మండల పరిధిలోని కొండకల్ తాండ గిరిజనుల భూములను విక్రమ్ రెడ్డి అనే భూస్వామితో కుమ్మక్కు అయ్యి అపర్ణ కన్స్ట్రక్షన్ యాజమాన్యం గిరిజనుల భూములను ఆక్రమించి వేలకోట్ల అక్రమాలకు పాల్పడిన వారిపై క్రిమినల్ కేసులు పెట్టాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాడు కొండకల్ తాండ గిరిజనుల సమస్యలు అడిగి తెలుసుకోవడానికి జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య నేతృత్వంలో సిపిఐ ప్రతినిధి బృందం తండాను సందర్శించింది ఈ బృందంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కే రామస్వామి పానుగంటి పర్వతాలు గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి శివ సిపిఐ శంకర్పల్లి మండల కార్యదర్శి సుధీర్ ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వడ్ల సత్యనారాయణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు జే అంజయ్య మహిళా సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మంజుల తో కలిసి ఆయన గిరిజనులతో మాట్లాడారు ఈ సందర్భంగా గిరిజనులు సిపిఐ బృందానికి జరిగిన అన్యాయాన్ని వివరించడం జరిగింది తాండ భూ బాధితులను ఉద్దేశించి జంగయ్య మాట్లాడుతూ సర్వేనెంబర్ 392 లోని ప్రభుత్వ భూమి 217 వల్లభ స్వామి దేవాదాయ భూమి సర్వేనెంబర్ 42 ఎకరాల మరియు 352 .362.364.377. లోని 300 ఎకరాల ప్రభుత్వ గిరిజనుల భూములను ఆక్రమించి వేలకోట్ల రూపాయలను దండుకోవడానికి అపర్ణ యాజమాన్యం విక్రం రెడ్డితో నిలకతై ఈ ఆర్థిక దోపిడీకి పాల్పడుతున్నదని ఆయన ఆరోపించారు గిరిజన ప్రజల భూములను గిరిజనులకే దక్కేవరకు సిపిఐ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ మరియు రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లే విధంగా ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు గిరిజనుల భూములు ఆక్రమిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవలసిన అధికారులు పోలీసు యంత్రాంగం దోపిడీకి పాల్పడిన వారికే రక్షణ కల్పించి అన్యాయమైన గిరిజనులను పోలీసు స్టేషన్కు తీసుకెళ్లి ఇబ్బందులకు గురి చేయడం గురిచేయడం దుర్మార్గమని ఆయన మండిపడ్డారు అన్యాయానికి గురైన గిరిజనుల పైన అక్రమ కేసులు బనాయించి వేధింపులకు గురిచేసి ఆ భూములను స్వాధీనం చేసుకునే కుట్ర జరుగుతున్నదని ఆయన ఆందోళన చెందారు ప్రజా ప్రభుత్వం అని చెప్పుకునే రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఈ అన్యాయాన్ని ఎందుకు చూడడం లేదని ఆయన నిలదీశారు గిరిజనుల సమస్యలను పరిష్కరించకపోతే ఈ పోరాటాన్ని మరింత ఉధృతంగా చేస్తామని ఆయన అధికారులను హెచ్చరించారు ఈ కార్యక్రమంలో గోపాల్ రెడ్డి జనార్దన్ రెడ్డి శివ రఘు నారాయణ మధు లలిత పాల్గొన్నారు.

## అక్రమ సంబంధం కేసులో హంతమైన వ్యక్తి మృతదేహం కోసం డ్రోన్లు గజ ఈతగాలతో వెతుకులాట

### కోట్ పల్లి ఎస్సై స్రవంతి



కోట్ పల్లి **(అక్టోబర్ 09 జనం రిపోర్టర్) :** గడిచిన సెప్టెంబర్ మాసములు జాడి మల్కాపూర్ ఎత్తిపోతల (జలపాతం)లో నలుగు రు వ్యక్తులు అతి కీరాతకంగా చంపి వేసిన సంఘటన కోటపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఈ సంఘటనలో నలుగురు వ్యక్తులు అక్టోబర్ 4వ తేదీ రిమాండ్ చేయడం జరిగింది. అక్టోబర్ 5వ తేదీ అనిత అనే వ్యక్తిని కూడా రిమాండ్ చేసి జైలుకు పంపించడం జరిగిందని పోలీసులు తెలిపారు. ఈ నలుగురు వ్యక్తులు చంపిన మృతదేహం జాడి మల్కాపూర్ , సంగాపూర్ జలపాతములో అక్టోబర్ 5వ తేదీ కర్ణాటక పోలీసుల సాయంతో కోటపల్లి పోలీసులు వెతికిన ఆచూకీ లభించలేదు. అక్టోబర్ 8వ తేదీ అదే జలపాతంలో కర్ణాటక పోలీసుల సహాయంతో దారూర్ సిఐ భీమ్ కుమార్, ఎస్ఐ స్రవంతి తో కలిసి పోలీసులు డ్రోన్ కెమెరా, గజ ఈత గల సాయంతో జలపాతములో గాలింపు చర్యలు చేపట్టిన ఆచూకీ లభించలేదు. రెండు మూడు రోజుల్లో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి తప్పకుండా మృతదేహాన్ని వెలికి తీసే ప్రయత్నం చేస్తామని ఎస్సై స్రవంతి తెలిపారు.

## సింగరేణి ని కాపాడుకుందాం,రక్షణ తో కూడిన బొగ్గు ఉత్పత్తి ని సాధించుకుందాం.....

### జిడికె 11వ ఇంక్లయిన్ లో జరిగిన బోనాల ఉత్సవాల్లో సీతారామయ్య.....





రామగుండం **(అక్టోబర్ 09 జనం రిపోర్టర్) :** బుధవారం గోదావరిఖని జిడికె 11వ. ఇంక్లయిన్ లో దుర్గా దేవి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా జరిగిన బోనాల కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతున్న గుర్తింపు సంఘం ఏఐటీయుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య. సింగరేణి కార్మికులు వారి కుటుంబ సభ్యులకు ముందుగా దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ లో సింగరేణికి నూతన బొగ్గు గనులు రావాలని, అందుకు ఏఐటియుసి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పై ఒత్తిడి తెచ్చి నూతన గనులను సాధించుకుంటామని, అందుకోసం సింగరేణి కార్మిక వర్గం ఏఐటియుసి ఇచ్చే పోరాట కార్యక్రమాల్లో పాల్గొనాలని ఆయన కోరారు. అదే విధంగా దుర్గమ్మ తల్లి దీవెనలు సింగరేణి పై ఉండాలని, వారి కుటుంబాలపై అమ్మ వారి ఆశీస్సులు ఉండాలని ఆయన కోరారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్, బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం, పిట్ సెక్రటరీ ఎం.సంపత్, నాయకులు సిద్దమల్ల రాజు, ఎం.చక్రపాణి, నాయిని శంకర్, సంతోష్ రెడ్డి, శశాంక్, పొన్నం రంజిత్, ఆరేల్లి రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. కాగా బోనాల కార్యక్రమంలో గని అధికారులు, కార్మికులు, ఏఐటియుసి నాయకులు, కార్యకర్తలు గని ఆవరణలో డి.జే.పాటలతో , డప్పు చప్పుళ్ళతో నృత్యాలు చేస్తూ ప్రదర్శన లో పాల్గొన్నారు.

## మంద కృష్ణ మాదిగను అక్రమ అరెస్టును నిరసిస్తూ వెంటనే విడుదల చేయాలని డిమాండ్

### మంద కుమార్ మాదిగ



హసన్ పర్తి మండలం **(అక్టోబర్ 09 జనం రిపోర్టర్) :** హసన్ పర్తి మండల కేంద్రంలోఎమ్మార్పీఎస్,ఎంఎస్ పి ఆధ్వర్యంలో రహదారిపై రాస్తా రోకో చేస్తూ మందకృష్ణ మాదిగను అక్రమ అరెస్టును నిరసిస్తూ వెంటనే విడుదల చేయాలని రాస్తా రోకో చేస్తున్న ఎం.ఎస్.పి ఎమ్మార్పీఎస్ నాయకులు జాతీయ నేత మంద కుమార్ మాదిగ అనంతరం ఆయన మాట్లాడుతూ హైదరాబాదులో మందకృష్ణ మాదిగ నాయకత్వంలో నిరసన ప్రదర్శన నిర్వహిస్తుండగా అక్రమ అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం వెంటనే మందకృష్ణ మాదిగని విడుదల చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం ఆగస్ట్ ఒకటవ తేదీన సుప్రీంకోర్టు ధర్మాసనం ఎస్సీల వర్గీకరణను రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయాలని తీర్పు ఇచ్చిన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ఉద్యోగాల భర్తీలో వెంటనే ఆర్డరినెస్ తీసుకొచ్చి ఎస్సీల వర్గీకరణ ప్రకారం చేస్తామని ఇంతకుముందు ఇచ్చిన ఉద్యోగ నోటిఫికేషన్ కూడా వర్గీకరణ ప్రకారం ఉద్యోగ భర్తీ చేస్తామని నిండు అసెంబ్లీలో మాట్లాడడం జరిగింది అలా చేయకుండా ఎస్సీల వర్గీకరణ విషయంలో జాప్యం చేస్తున్నందుకు గాను మందకృష్ణ మాదిగ నిరసన ప్రదర్శన నిర్వహిస్తుండగా మందకృష్ణ మాదిగని అక్రమ అరెస్టు చేశారు దీనిని ఖండిస్తూ రహదారిపై రాస్తారోకో చేస్తూ మందకృష్ణ మాదిగని వెంటనే విడుదల చేసి సుప్రీంకోర్టు ధర్మాసనం తీర్పు ప్రకారం ఉద్యోగాలను భర్తీ చేయాలని డిమాండ్ చేస్తున్నాం ఈ కార్యక్రమంలో పుట్ట రవి మాదిగ,ఆరెపల్లి పవన్ మాదిగ,రాజారపు బిక్షపతి మాదిగ,రేణుకుంట్ల దుర్గాప్రసాద్ మాదిగ,సాంబయ్య మాదిగ, సూర్య మాదిగ, డిజె శీను మాదిగ తదితరులు పాల్గొన్నారు

## బడా ఖానా కార్యక్రమాన్ని దసరా పండుగ తర్వాత ఏర్పాటు చేయండి- లేదా పండుగ లోపు స్వీట్ పాకెట్ ఇవ్వండి.....

### ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్....



రామగుండం **(అక్టోబర్ 09 జనం రిపోర్టర్) :** సింగరేణి యాజమాన్యం ఈ నెల 11న. దసరా పండుగ ను పురస్కరించుకుని సింగరేణి వ్యాప్తంగా అన్ని గనులు డిపార్ట్మెంట్లు, ఓసిపి లలో కార్మికుల కోసం బడాఖానా (విందు భోజనం) పెద్ద ఎత్తున ఏర్పాటు చేయాలని నిర్ణయించిందని, ఈ విషయం లో యాజమాన్యం నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని, కానీ కార్మికుల కుటుంబాలు సద్దుల బతుకమ్మ, దసరా పండుగ ల సందర్భంగా చాలా బిజీగా ఉంటారని, అదేవిధంగా కొన్ని కార్మిక కుటుంబాలు పండుగలను తమ స్వంత గ్రామాల్లో జరుపు కోవాడానికి కుటుంబంతో సహా కార్మికులు వెళ్తారని, ఇట్టి కార్యక్రమాన్ని దసరా పండుగ తర్వాత ఏర్పాటు చేస్తే బాగుంటుందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్ ఒక ప్రకటనలో సింగరేణి యాజమాన్యాన్ని కోరారు . గత వారం రోజులుగా సింగరేణి వ్యాప్తంగా దుర్గా దేవి నవరాత్రి ఉత్సవాలలో కార్మికులు తల మునకలై ఉన్నారని, కార్మికులు స్వంతంగా చందాలు వేసుకుని అమ్మ వారి పూజలతో పాటు అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించడం వల్ల కార్మికులు ఇట్టి బడాఖానా పై పెద్దగా ఆసక్తి చూపించరని, కనుక యాజమాన్యం దీనిని దసరా పండుగ తర్వాత ఏర్పాటు చేయాలని, లేదా పండుగ లోపు స్వీట్ బాక్స్ లు పంపిణీ చేపట్టాలని ఆయన ఒక ప్రకటనలో సింగరేణి యాజమాన్యాన్ని కోరారు.

## జనావాసాల మీదుగా ప్రవహిస్తున్న మురుగు నీటి కాలువలోకి ఆర్ ఎఫ్ సి ఎల్ ఫ్యాక్టరీ నుండి వెలువడుతున్న విష రసాయన వ్యర్థాలు వదలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి....



రామగుండం **(అక్టోబర్ 09 జనం రిపోర్టర్) :** జనావాసాల మీదుగా ప్రవహిస్తున్న మురుగు నీటి కాలువలోకి ఆర్ ఎఫ్ సి ఎల్ ఫ్యాక్టరీ నుండి వెలువడుతున్న విష రసాయన వ్యర్థాలు వదలకుండా, తగు జాగ్రత్తలు తీసుకోవాలని రామగుండం ఫర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ శరవణన్ కలిసి, రామగుండం నగర మేయర్ బంగి అనిల్ కుమార్ , కార్పొరేటర్లు మహంకాళి స్వామి , బొంతల రాజేష్ , ముస్తఫా తదితర నాయకులు కోరారు. బుధవారం ఆర్ ఎఫ్ సి ఎల్ ఫ్యాక్టరీ సందర్శనకు విచ్చేసిన ఆయనను రామగుండం ఎం ఎల్ ఎ ఆదేశాల మేరకు కలిసి వినతి పత్రం సమర్పించారు. ఆర్ ఎఫ్ సి ఎల్ కారణంగా వాయు , జల , శబ్ద కాలుష్యంతో బాధపడుతున్న వీర్లపల్లి కి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ అమలు చేయాలని కోరారు. స్థానికులకే ఫ్యాక్టరీ లో ఉద్యోగాలు ఇవ్వాలని కోరారు. సామాజిక భాధ్యతగా ప్రభావిత ప్రాంతాల అభివృద్ధికి నిధులు కేటాయించాలని కోరారు.

## టిడిపి తీర్థం పుచ్చుకున్న మాజీ రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు బీద మస్తాన్రావు



రేపల్లె **(అక్టోబర్ 09 జనం రిపోర్టర్) :** తెలుగుదేశం పార్టీలో చేరిన వైసీపీ మాజీ రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణా రావు, బీద మస్తాన్ రావు ఉండవల్లిలోని చంద్రబాబు నివాసంలో తెలుగుదేశం పార్టీలో మోపిదేవి వెంకటరమణా రావు, బీద మస్తాన్ రావు లకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వీరి వెంట నియోజకవర్గ నుండి సుమారు వందకారులలో మోపిదేవికి సంఘీభావం తెలిపేందుకు నాయకులు వెళ్లారు వీరంతా తాడేపల్లి లోనే మోపిదేవి నివాసంలో మోపిదేవి వెంకటరమణారావును అభినందించారు మోపిదేవికి సంఘీభావం తెలియజేశారు- కార్యక్రమంలో పాల్గొన్న మంత్రులు కొల్లు రవీంద్ర, గొట్టిపాటి రవికుమార్, అనగాని సత్య ప్రసాద్ లు పాల్గొన్నారు

## జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), కమీషనర్ (ఎఫ్ ఎ సి ) అరుణ శ్రీ ఆదేశాల మేరకు,

### గౌతమి నగర్ లో అనుమతి లేని కట్టడాన్ని కూల్చివేత....



రామగుండం **(అక్టోబర్ 09 జనం రిపోర్టర్) :** గౌతమి నగర్ లో అనుమతి లేని కట్టడాన్ని రామగుండం నగర సంస్థ కూల్చివేసింది. పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), కమీషనర్ (ఎఫ్ ఎ సి ) అరుణ శ్రీ ఆదేశాల మేరకు, రామగుండం నగరపాలక సంస్థ పట్టణ ప్రణాళికా విభాగం సిబ్బంది బుధవారం ఉదయం గౌతమి నగర్ లోని ఎక్స్ సర్వీస్ మెన్ కాలనీలో పర్లపెల్లి సందీప్ అనే వ్యక్తి నిర్మిస్తున్న అనధికార కట్టడాన్ని కూల్చివేశారు. నోటీస్ జారీ చేసినప్పటికీ సదరు భవన నిర్మాణ యజమాని స్పందించలేదని పట్టణ ప్రణాళికా విభాగం ఎ సి పి శ్రీధర్ ప్రసాద్ , టి పి ఎస్ నవీన్ తెలిపారు. నగర పాలక సంస్థ అనుమతి పొందిన తరువాతనే భవన నిర్మాణాలు చేపట్టాలని వారు సూచించారు.

## బుమ్రా దెబ్బకు బిత్తరపోయిన బంగ్లాదేశ్..



చెపాక్ వేదికగా బంగ్లాదేశ్‌తో జరుగుతున్న తొలి టెస్టులో భారత్ పట్టుబిగిస్తోంది. మొదట బ్యాటుతో చెలరేగిన టీమిండియా తర్వాత బంతితో విజృంభిస్తోంది. ఓవర్‌నైట్ స్కోరు 339/6తో రెండో రోజు ఆట ఆరంభించిన భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 376 పరుగులకు ఆలౌటైంది. రవిచంద్రన్ అశ్విన్ (113బీ 133 బంతుల్లో 11 ఫోర్లు, 2 సిక్సర్లు) సెంచరీతో చెలరేగాడు. రవీంద్ర జడేజా (86బీ 124 బంతుల్లో 10 ఫోర్లు, 2 సిక్సర్లు) గొప్పగా పోరాడాడు. యశస్వి జైస్వాల్ (56బీ 118 బంతుల్లో 9 ఫోర్లు), రిషబ్ పంత్ (39బీ 52 బంతుల్లో 6 ఫోర్లు) రాణించారు. బంగ్లాదేశ్ బౌలర్లలో హసన్ మహ్మద్ (5/83) వికెట్లతో మెరిశాడు. తస్కిన్ అహ్మద్ మూడు (3/55) వికెట్లు తీశాడు. అనంతరం బ్యాటింగ్‌కు వచ్చిన బంగ్లాదేశ్‌ను స్టార్ బౌలర్ జస్‌ప్రీత్ బుమ్రా తొలి ఓవర్‌లోనే దెబ్బకొట్టాడు. బుల్లెట్‌లా వేసిన ఆఖరి బంతికి బంగ్లా ఓపెనర్ షాద్మాన్ ఇస్లామ్ (2) క్లీన్‌బౌల్డ్ అయ్యాడు. అయితే షాద్మాన్‌ను బుమ్రా తెలివిగా బోల్తాకొట్టించాడు. మొదటి అయిదు బంతుల్ని ఓవర్ ది వికెట్‌గా వేశాడు. అంతేగాక ఔట్ స్వింగర్స్‌తో బ్యాటర్‌ను ఇబ్బందిపెట్టాడు. కానీ ఆఖరి బంతిని రౌండ్ ది వికెట్‌గా బౌలింగ్ చేశాడు. మరోవైపు షాద్మాన్ చివరి బాల్ కూడా ఔట్ స్వింగర్ అవుతుందేమో అని భ్రమపడి డిఫెండ్‌కు ప్రయత్నించలేదు. కానీ బుమ్రా యాంగిల్‌ను మార్చి బంగ్లా ఓపెనర్‌ను బిత్తరపోయేలా చేశాడు. ఇక ఆకాశ్ దీప్ వరుసగా రెండు వికెట్లు తీయడంతో రెండో రోజు ఆటలో లంచ్ విరామానికి బంగ్లాదేశ్ 9 ఓవర్లకు 26/3 స్కోరుతో కష్టాల్లో పడింది. తొమ్మిదో ఓవర్ తొలి బంతికి జకీర్ హసన్ (3)ను క్లీన్ బౌల్డ్ చేసిన ఆకాశ్.. తర్వాతి బంతికి మోమినుల్‌ను గోల్డెన్ డకౌట్‌గా పెవిలియన్‌కు చేర్చాడు. ఆకాశ్ దీప్‌కు హ్యాట్రిక్ దక్కకుండా ముష్ఫికర్ మూడో బంతిని అడ్డుకున్నాడు. కాగా, రెండో రోజు ఆటలో మొదటి సెషన్‌లో ఏడు వికెట్లు పడ్డాయి. అన్ని వికెట్లను ఫాస్ట్ బౌలర్లే తీయడం విశేషం. బంగ్లా బౌలర్లలో తస్కిన్ మూడు, హసన్ ఒక్క వికెట్ తీయగా, ఆకాశ్ రెండు, బుమ్రా ఒక వికెట్ పడగొట్టారు. బంగ్లాదేశ్ ఇంకా 350 పరుగుల వెనుకంజలో ఉంది.

## అరుదైన ఘనత సాధించిన టీమిండియా స్టార్ బౌలర్..



బంగ్లాదేశ్‌తో చెన్నైలోని ఎంఏ చిదంబరం స్టేడియంలో జరుగుతున్న తొలి టెస్టు మ్యాచ్‌లో రెండో రోజు భారత ఫాస్ట్ బౌలర్ జస్ప్రీత్ బుమ్రా తన పేరు మీద రికార్డు రాసిపెట్టుకున్నాడు. అంతర్జాతీయ క్రికెట్‌లో 400 వికెట్లు పూర్తి చేశాడు. ఈ ఘనత సాధించిన భారత్ తరఫున 10వ బౌలర్‌గా బుమ్రా నిలిచాడు. అంతే కాకుండా.. అంతర్జాతీయ క్రికెట్‌లో 400 వికెట్లు పూర్తి చేసిన ఘనత సాధించిన ఆరో భారత ఫాస్ట్ బౌలర్ బుమ్రా. హసన్ మహమూద్ ఔట్ చేసి బుమ్రా అంతర్జాతీయ క్రికెట్‌లో 400 వికెట్లు పూర్తి చేసుకున్నాడు. బంగ్లాదేశ్‌తో జరిగిన తొలి ఇన్నింగ్స్‌లో బుమ్రా అద్భుత ప్రదర్శన చేశాడు. 11 ఓవర్లలో 50 పరుగులిచ్చి నాలుగు వికెట్లు పడగొట్టాడు. బుమ్రా అద్భుత బౌలింగ్‌తో బంగ్లాదేశ్ బ్యాటర్లను ముప్పుతిప్పలు పెట్టాడు. తొలి ఓవర్‌లోనే బంగ్లాదేశ్ ఓపెనర్ షాద్‌మన్ ఇస్లామ్‌ను బుమ్రా బౌల్డ్ చేసి పెవిలియన్‌కు పంపాడు. ఆ తర్వాత ముష్ఫికర్ రహీమ్, హసన్ మహమూద్, తస్కిన్ అహ్మద్ వికెట్లు తీశాడు.

### హిట్ కొట్టాకే ఫాన్స్ ముందుకు అయ్యగారు!

### కపిల్-జహీర్‌ల జాబితాలో చేరిన బుమ్రా:

అంతర్జాతీయ క్రికెట్‌లో 400 వికెట్లు పూర్తి చేసిన తర్వాత.. కపిల్ దేవ్, జహీర్ ఖాన్, ఇషాంత్ శర్మ, మహ్మద్ షమీ వంటి ఫాస్ట్ బౌలర్ల జాబితాలో చేరాడు. బుమ్రా తన 227వ ఇన్నింగ్స్‌లో అంతర్జాతీయ క్రికెట్‌లో 400 వికెట్లు తీసిన ఫీట్‌ను పూర్తి చేశాడు.

### 2018లో టెస్టుల్లో అరంగేట్రం చేసిన బుమ్రా:

బుమ్రా ప్రస్తుతం ప్రపంచంలోని అన్ని ఫార్మాట్లలో అత్యుత్తమ బౌలర్‌గా ఉన్నాడు. ఐపీఎల్‌లో అద్భుతంగా రాణించిన బుమ్రా.. మొదట పరిమిత ఓవర్ల స్పెషలిస్ట్‌గా ఉన్నాడు. త్వరలోనే టెస్ట్ క్రికెట్‌లో భారతదేశానికి ముఖ్యమైన బౌలర్‌గా ఎదిగాడు. ఈ ఏడాది ప్రారంభంలో ఇంగ్లండ్‌తో జరిగిన నాలుగు టెస్టు మ్యాచ్‌ల్లో బుమ్రా 19 వికెట్లు పడగొట్టాడు.

## ద్రవిడ్‌కు తోడుగా అతడు.. మళ్లీ హిట్ కొడుతారా..?



భారత పురుషుల జట్టు మాజీ బ్యాటింగ్ కోచ్ విక్రమ్ రాథోర్ ఐపీఎల్‌లో తన మార్క్ చూపించనున్నాడు. ఇప్పుడు కూడా అతడు కోచ్ రాహుల్ ద్రవిడ్ తో కలిసి పనిచేయనున్నాడు. అవును.. రాజస్థాన్ రాయల్స్ బ్యాటింగ్ కోచ్‌గా విక్రమ్ రాథోర్ నియమితులయ్యాడు. టీమిండియాకు టీ20 ట్రోఫీకి అందించిన ఈ ఇద్దరూ ఫ్రాంచైజీ క్రికెట్‌లో హిట్ కొట్టేందుకు సిద్ధమయ్యారు. ఈ విషయాన్ని శుక్రవారం రాజస్థాన్ ఫ్రాంచైజీ వెల్లడించింది. ఈమధ్యే ద్రవిడ్‌ను తమ జట్టుకు హెడ్‌కోచ్‌గా ప్రకటించిన విషయం తెలిసిందే. రాజస్థాన్ బ్యాటింగ్ కోచ్‌గా విక్రమ్ నియామకం పట్ల ద్రవిడ్ సంతోషం వ్యక్తం చేశాడు. 'చాలా ఏడ్లుంగా విక్రమ్‌తో కలిసి పని చేశాను. అతడి సాంకేతిక అనుభవం, ప్రశాంతంగా ఉండే తీరు, భారత పరిస్థితులపై అతడికి ఉన్నఅవగాహన రాజస్థాన్ రాయల్స్‌కు ఎంతో పనికొస్తాయని నమ్మకంగా చెబుతున్నా. కోచింగ్ బృందంగా ఇద్దరి మధ్య మంచి అనుబంధం ఉంది. ఇద్దరం కలిసి టీమిండియా విజయాల్లో భాగమయ్యాం. మరోసారి విక్రమ్‌తో పనిచేసే అవకాశం దక్కినందుకు థ్రిల్‌గా ఫీలవుతున్నా. యువ ఆటగాళ్లకు తర్ఫీదు ఇవ్వడంలో అతడు ఎక్స్‌పర్ట్' అని ద్రవిడ్ తెలిపాడు.

### మూడు ఐసీసీ ఫైనల్స్



ద్రవిడ్, విక్రమ్ రాథోర్‌లు తొలిసారి టీమిండియాకు కలిసి పనిచేశారు. రొటేషన్ విధానానికి శ్రీకారం చుట్టి అందరికీ అవకాశాలు కల్పించారు. అంతేకాదు భారత జట్టును వరుసగా మూడు ఐసీసీ ఫైనల్స్‌కు తీసుకెళ్లారు. ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్ ఫైనల్ .. ఆ తర్వాత వన్డే వరల్డ్ కప్‌లో రోహిత్ శర్మ బృందం కప్ చేజార్చుకుంది. కానీ, టీ20 వరల్డ్ కప్‌లో ద్రవిడ్ టీమ్ కల ఫలించింది. 17 ఏండ్లుగా ఊరిస్తున్న పొట్టి ప్రపంచ కప్ భారత్ ఖాతాలో చేరింది.

### విక్రమ్ రాథోర్, ద్రవిడ్

ఐపీఎల్ తొలి సీజన్(2008) విజేత అయిన రాజస్థాన్ మళ్లీ ట్రోఫీని ముద్దాడింది లేదు. సంజూ శాంసన్ కెప్టెన్సీలో ఓసారి ఫైనల్ చేరినా రన్నరప్‌గా నిరాశపరిచింది. దాంతో, ఈసారి టైటిల్ కొట్టడమే లక్ష్యంగా పెట్టుకున్న రాజస్థాన్ కోచింగ్ స్టాఫ్‌ను మార్చేసింది. భారత జట్టును వరల్డ్ కప్ చాంపియన్‌గా నిలిపిన ద్రవిడ్, విక్రమ్‌లను కోరి మరీ తెచ్చుకుంది.

## మొన్న బంగ్లా పై పురుషులు..
## నేడు సౌత్ ఆఫ్రికాపై మహిళలు..



పాకిస్తాన్ వేదికగా సౌత్ ఆఫ్రికా మహిళల జట్టు మూడు టీ -20 ల సిరీస్ ఆడింది. 2-1 తేడాతో సిరీస్ సొంతం చేసుకుంది. శుక్రవారం జరిగిన చివరిదైన మూడో టి20 లో సౌత్ ఆఫ్రికా మహిళల జట్టు 8 వికెట్ల తేడాతో విజయం సాధించింది. తద్వారా సిరీస్ దక్కించుకుంది.. ఈ మ్యాచ్ లో ముందుగా బ్యాటింగ్ చేసిన పాకిస్తాన్ జట్టు 20 ఓవర్లలో ఐదు వికెట్ల నష్టపోయి 153 పరుగులు చేసింది. సిద్రా అమీన్(37) వికెట్ కీపర్ మునీబా అలీ(33) టాప్ స్కోరర్ లు నిలిచారు. ఫాతిమాసనా(27), గుల్ ఫిరోజా(18) ధాటిగా ఆడే క్రమంలో వెంట వెంటనే ఔటయ్యారు. సౌత్ ఆఫ్రికా బౌలర్లలో క్లో ట్రయాన్, తుమీ సెఖుసెఖునే నోన్కులు లేకో ఎంలాబా, సునే లూస్ తలా ఒక వికెట్ దక్కించుకున్నారు. సౌత్ ఆఫ్రికా బౌలర్లు ఎక్స్ ట్రాల రూపంలో 12 పరుగులు సమర్పించుకోవడం విశేషం. మునీబా అలీ, ఫిరోజా తొలి వికెట్ కు 50 పరుగుల భాగస్వామ్యాన్ని నెలొల్పారు. మునీబా అలీ ఉన్నంతలో మెరుపులు మెరిపించింది. 26 బంతుల్లో నాలుగు ఫోర్ల సహాయంతో 33 పరుగులు చేసింది. దురదృష్టవశాత్తు తజ్మీన్ బ్రిట్స్ చేతిలో రనౌట్ అయింది.

### ధాటిగా దక్షిణాఫ్రికా

154 పరుగుల విజయ లక్ష్యం తో బర్లోకి దిగిన దక్షిణాఫ్రికా మహిళల జట్టు మూడు పరుగుల వద్ద తజ్మిన్ బ్రిట్స్(0) వికెట్ కోల్పోయింది. అయితే ఆ జోరును పాకిస్తాన్ బౌలర్లు కొనసాగించ లేకపోయారు.. లారా వోల్వర్ట్(45), అన్నె కె బోష్(46), అన్నెరీ డెర్కెసెన్ (44) పరుగులు చేయడంతో దక్షిణాఫ్రికా ఘన విజయాన్ని సాధించింది. 18.3 ఓవర్లలోనే కేవలం రెండు వికెట్లు కోల్పోయి 154 పరుగులు చేసి.. దక్షిణాఫ్రికా విజేతగా నిలిచింది. పాకిస్తాన్ బౌలర్లలో తుబా హాసన్, సాదియా ఇక్బాల్ చెరో వికెట్ దక్కించుకున్నారు. ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ పురస్కారాన్ని దక్షిణాఫ్రికా క్రీడాకారిణి సునే లూస్ దక్కించుకుంది. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ పురస్కారాన్ని అన్నెరీ డెర్కెసెన్ సొంతం చేసుకుంది. కాగా, తొలి టి20 మ్యాచ్ లో సౌత్ ఆఫ్రికా గెలిచింది. ముందుగా బ్యాటింగ్ చేసిన దక్షిణాఫ్రికా నాలుగు వికెట్ల నష్టానికి 132 పరుగులు చేయగా , పాకిస్తాన్ ఐదు వికెట్లు నష్టపోయి 122 పరుగులు మాత్రమే చేయగలిగింది. 10 పరుగుల తేడాతో ఓటమిపాలైంది. రెండవ టి20 లో పాకిస్తాన్ ముందుగా బ్యాటింగ్ చేసి నాలుగు వికెట్ల నష్టానికి 181 పరుగులు చేసింది. ఈ లక్ష్యాన్ని చేదించే క్రమంలో సౌత్ ఆఫ్రికా తడబడింది. నిర్ణీత 20 ఓవర్లు ఆడి నాలుగు వికెట్ల నష్టానికి, 168 రన్స్ మాత్రమే చేసి.. 13 పరుగుల తేడాతో ఓటమిపాలైంది.

## యువీ 7 సిక్సర్లు కొట్టేవాడు.. ఆ లక్‌తో బతికిపోయా





ఒకే ఓవర్‌లో యువరాజ్ సింగ్ బాదిన ఆరు సిక్సర్ల ఊచకోతకు గురువారంతో సరిగ్గా 17 ఏళ్లు. ఈ నేపథ్యంలో యువరాజ్ బ్యాటు వేటుకు బలి అయిన ఇంగ్లండ్ మాజీ ఫాస్ట్ బౌలర్ స్టువర్ట్ బ్రాడ్ స్పందించాడు. ట్రెంట్‌బ్రిడ్జ్ వేదికగా ఇంగ్లండ్ వర్సెస్ ఆస్ట్రేలియా మధ్య జరిగిన తొలి వన్డేలో వ్యాఖ్యాతగా ఉన్న సమయంలో యువీ మిగిల్చిన పీడ కల గురించి మాట్లాడాడు. యువరాజ్ సింగ్ విధ్వంసానికి సంబంధించిన వీడియోను ఆ తర్వాత ఎన్నడూ చూడలేదని స్టువర్ట్ బ్రాడ్ తెలిపాడు. అయితే ఆ ఓవర్‌లో పొరపాటును నో బాల్ పడితే.. దాన్ని కూడా యువీ సిక్సర్‌గా మలిచేవాడని, అంతటి ఊపులో యువరాజ్ ఉన్నాడని అన్నాడు. అదృష్టవశాత్తు ఆ ఓవర్‌లో నో బాల్ వేయలేదని బ్రాడ్ పేర్కొన్నాడు. 2007 టీ20 ప్రపంచకప్‌లో ఇంగ్లండ్‌తో జరిగిన మ్యాచ్‌లో బ్రాడ్ వేసిన 19వ ఓవర్‌లో యువరాజ్ అన్ని బంతుల్ని సిక్సర్లుగా మలిచిన సంగతి తెలిసిందే. ఈ అపూర్వ ఘట్టాన్ని భారత క్రికెట్ అభిమానులు అంత సులువుగా మరిచిపోలేదరు. 2007 సెప్టెంబర్ 19న ఈ విధ్వంసం జరిగింది. యువరాజ్‌ను లక్ష్యంగా చేసుకుని ఫ్లింటాఫ్ చేసిన కవ్వింపులు స్టువర్ట్ బ్రాడ్‌కు శాపంగా మారింది. చరిత్రకు నాంది పలికింది. టీ20ల్లో ఒకే ఓవర్‌లో ఆరు సిక్స్‌లు కొట్టిన తొలి బ్యాటర్‌గా యువీ ఆ రోజు చరిత్ర సృష్టించాడు. అలాగే అత్యంత వేగవంతమైన హాఫ్ సెంచరీ సాధించిన ఆటగాడిగా రికార్డులకెక్కాడు. ఆ మ్యాచ్‌లో 17వ ఓవర్లో యువరాజ్ క్రీజులోకి అడుగుపెట్టాడు. ఆ తర్వాత ఫ్లింటాఫ్ బౌలింగ్‌లో యువీ రెండు ఫోర్లు బాదాడు. అనంతరం యువీని ఫ్లింటాఫ్ కవ్వించాడు. దీంతో కోపంతో రగిలిపోయిన యువరాజ్ తర్వాతి ఓవర్‌లో పెను విధ్వంసం సృష్టించాడు. బ్రాడ్ వేసిన మొదటి బంతిని డీప్ వికెట్‌కు, లాంగాన్‌కు మధ్యగా సిక్సర్ బాదాడు. రెండో బంతిని ఫ్లిక్‌తో డీప్ మీదుగా స్టాండ్స్‌లో పడేశాడు. ఇక తర్వాత ఎక్స్‌ట్రా కవర్స్, బ్యాక్‌వర్డ్ పాయింట్, ఓవర్ మిడ్‌వికెట్ మీదుగా సిక్సర్ల వర్షం కురిపించాడు.ఆఖరి బంతిని వైడ్ మిడాన్ మీదుగా సిక్స్ కొట్టి యువీ చరిత్ర సృష్టించాడు.

## కోహ్లీ నామస్మరణతో దద్దరిల్లిన స్టేడియం..!



టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీని చెన్నై అభిమానులు ఎగతాళి చేశారంటూ జరిగిన ప్రచారాన్ని అక్కడి ఫ్యాన్స్ ఖండించారు. ఆ ప్రచారానికి ధీటుగా కోహ్లీ నామస్మరణతో చెన్నై స్టేడియాన్ని దద్దరిల్లించారు. టీమిండియా స్టార్ బ్యాటర్ అయిన కోహ్లీ అంటే తమకు విపరీతమైన అభిమానమని తమ చర్యలతో చాటి చెప్పారు. అభిమానుల పిలుపునకు కోహ్లీ కూడా చేతులు ఊపుతూ స్పందించాడు. బంగ్లాదేశ్‌తో జరుగుతున్న తొలి టెస్ట్ సందర్భంగా ఈ ఘటన చోటు చేసుకుంది. ఇందుకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్‌గా మారింది.

### అసలేం జరిగిందంటే..?

ఈ మ్యాచ్ తొలి రోజు ఆటలో విరాట్ కోహ్లీ ఔటైన సందర్భంలో చెన్నై అభిమానులు బిగ్గరగా అరుస్తూ సంతోషం వ్యక్తం చేసినట్లు సోషల్ మీడియా వేదికగా ప్రచారం జరిగింది. ఇందుకు సంబంధించిన వీడియోను షేర్ చేస్తూ కొంతమంది నెటిజన్లు చెన్నై అభిమానులను తప్పుబట్టారు. ఐపీఎల్ 2024 సీజన్‌లో చెన్నై సూపర్ కింగ్స్‌తో జరిగిన ఆఖరి లీగ్ మ్యాచ్‌లో ఆర్‌సీబీ సంచలన విజయంతో రన్‌రేట్‌ను మెరుగుపరుచుకొని ప్లే ఆఫ్స్‌కు అర్హత సాధించిన విషయం తెలిసిందే.

### అతి సంబరాలతో..

ఈ విజయాన్ని ఆర్‌సీబీ అభిమానులు టైటిల్ గెలిచినంత రీతిలో సెలెబ్రేట్ చేసుకున్నారు. ఈ సంబరాలు చెన్నై అభిమానులను తీవ్రంగా బాధించాయి. అయితే ఫస్టాఫ్ సీజన్‌లో వరుస పరాజయాలతో చతికిలపడిన ఆర్‌సీబీ.. సెకండాఫ్‌లో సంచలన ప్రదర్శనతో అనూహ్యంగా ప్లే ఆఫ్స్ చేరడంతో ఆ జట్టు అభిమానుల సంతోషానికి హద్దే లేకుండా పోయింది. ఈ క్రమంలోనే ఆర్‌సీబీ, విరాట్ కోహ్లీపై కొంతమంది సీఎస్‌కే అభిమానులు కోపం పెంచుకున్నారు. ప్లే ఆఫ్స్‌లో ఆర్‌సీబీ ఓడినప్పుడు సంబరాలు చేసుకున్నారు. ఇదే కోపాన్ని బంగ్లాదేశ్‌తో తొలి టెస్ట్ సందర్భంగా కూడా చూపించారని కొంతమంది నెటిజన్లు ఆరోపించారు. అయితే ఇందులో ఏ మాత్రం వాస్తవం లేదు. విరాట్ కోహ్లీ ఔటైనందుకు అభిమానులు బిగ్గరగా అరవలేదు.

### పంత్ కోసం అరిస్తే..

రిషభ్ పంత్ మైదానంలోకి వస్తుండటంతో బిగ్గరగా అరిచారు. రోడ్డు ప్రమాదంతో రెండేళ్ల సుదీర్ఘ విరామం తర్వాత పంత్ రెడ్ బాల్ క్రికెట్ ఆడుతుండటంతో అతనికి స్వాగతం పలుకుతూ గట్టిగా అరిచారు. అంతే తప్పా కోహ్లీ ఔటయ్యాడని కాదు. కానీ కొంతమంది నెటిజన్లు ఉద్దేశపూర్వకంగా కోహ్లీని చెన్నై ఫ్యాన్స్ ఎగతాళి చేస్తున్నారంటూ కామెంట్స్ చేశారు. దాంతో రెండో రోజు ఆటలో కోహ్లీ నామస్మరణతో అతనిపై తమకు ఉన్న అభిమానాన్ని చెన్నై అభిమానులు చాటుకున్నారు.

## చెత్త బ్యాటర్ అంటూ బాబర్‌ను తిట్టిన మాజీ టీంమేట్..



ప్రస్తుతం పాకిస్తాన్ జట్టుతోపాటు బాబర్ ఆజం విమర్శలకు గురవుతున్నాడు. బంగ్లాదేశ్‌తో జరిగిన టెస్ట్ సిరీస్‌లో ఫ్లాప్ అయిన తర్వాత, బాబర్‌పై విమర్శల దాడి ఎక్కువైంది. ఇవన్నీ మర్చిపోయి వన్డే కప్‌లో ఆడుతున్న బాబర్‌కు.. అక్కడ కూడా విమర్శలు ఎదురవుతున్నాయి. పాకిస్థాన్ మాజీ కెప్టెన్ సర్ఫరాజ్ అహ్మద్ అతడిని దూషించాడు. ఇది కెమెరాలో రికార్డైంది. ఇదంతా గమనించిన బాబర్.. తన బ్యాట్‌తో సమాధానం చెప్పాడు. దీంతో సర్ఫరాజ్‌కు చెంపదెబ్బ కొట్టినట్లైంది. సర్ఫరాజ్ అహ్మద్ బాబర్‌ను ఎగతాళి చేస్తున్న వీడియో సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతోంది.

### సర్ఫరాజ్ అహ్మద్ ఏమన్నాడంటే?

బాబర్ అజామ్‌తో సహా పలువురు పాకిస్థానీ ఆటగాళ్లు పాకిస్థాన్‌లో వన్డే కప్ ఆడుతున్నారు. స్టాలిన్ జట్టుకు ఆడుతున్న బాబర్ ఆజం ప్రారంభ మ్యాచ్‌లలో దారుణంగా విఫలమయ్యాడు. దీంతో సోషల్ మీడియాలో విపరీతంగా ట్రోల్ అయ్యాడు. సెప్టెంబరు 19న, బాబర్ ప్రత్యర్థి డాల్ఫిన్స్ జట్టులో భాగమైన పాకిస్థాన్ మాజీ కెప్టెన్ సర్ఫరాజ్ ఖాన్, బాబర్‌ను మైదానంలో తీవ్రంగా అవమానించాడు. సర్ఫరాజ్ మాటలు స్టంప్ మైక్‌లో రికార్డ్ అయ్యాయి. సర్ఫరాజ్ వీడియోలో మాటంలాడెతే, 'బాబర్‌ని ఆడనివ్వండి. బాబర్‌కి 40 ఓవర్లు బౌల్ చేద్దాం. మిగతా వాళ్లంతా ఔట్ అవుతుంటారు' అంటూ దూషించాడు.

### తొలుత నెమ్మదిగా.. ఆ తర్వాత చెలరేగిన బాబర్..

మ్యాచ్‌లో బాబర్ ఆజం చాలా నెమ్మదిగా బ్యాటింగ్ చేస్తూ కనిపించాడు. బాబర్ వచ్చే సమయానికి అతని జట్టు 13 ఓవర్లలో 76 పరుగులు మాత్రమే చేసింది. దిగగానే స్టేడియం బాబర్ నినాదాలతో మారుమోగింది. బాబర్ 65 బంతుల్లోనే అర్ధ సెంచరీ సాధించి సెటిల్ అయ్యేందుకు సమయం తీసుకున్నాడు. కానీ, సర్ఫరాజ్ మాటలు విన్న బాబర్.. ఆ తర్వాత వేగం పెంచాడు. బాబర్ తర్వాతి 34 బంతుల్లో 50 పరుగులు పూర్తి అద్భుతమైన సెంచరీ సాధించాడు.

### జట్టుకు మాత్రం అవమానం..

స్టాలియన్స్ జట్టు నిరంతరం కష్టపడుతున్నట్లు అనిపించింది. బాబర్ ఒక చివర నుంచి పరుగులు రాబడుతున్నా.. మరొక ఎండ్ నుంచి మాత్రం వికెట్లు పడుతూనే ఉన్నాయి. అయితే బాబర్ అజామ్ సెంచరీతో ఆ జట్టు స్కోరు బోర్డులో 271 పరుగులు చేరాయి.

## హెడ్ ఊచకోత.. పరుగుల విధ్వంసం..
## రోహిత్ శర్మ రికార్డు బద్దలు





పరిమిత ఓవర్ల క్రికెట్‌లో ఆకాశమే హద్దుగా చెలరేగిపోతున్నాడు ఆస్ట్రేలియా స్టార్ ఓపెనర్ ట్రవిస్ హెడ్. విధ్వంసకర బ్యాటింగ్‌తో బౌలర్లకు చుక్కలు చూపిస్తూ తనకు తానే సాటి అన్నట్లుగా ముందుకు సాగుతున్నాడు. ఇప్పటికే టీ20 ఫార్మాట్లో పవర్ ప్లేలో అత్యధిక స్ట్రయిక్‌రేటుతో అత్యధిక పరుగులు రాబట్టిన క్రికెటర్‌గా కొనసాగుతున్న హెడ్.. వన్డేల్లోనూ హవా కొనసాగిస్తున్నాడు.

### ఆరోజు టీమిండియాపై

టీమిండియాతో వన్డే వరల్డ్‌కప్-2023 ఫైనల్లో ఈ లెఫ్టాండర్ బ్యాటర్ సృష్టించిన పరుగుల సునామీని ఎవరూ అంత తేలికగా మర్చిపోలేరు. నీలిసంద్రమైన అహ్మదాబాద్ స్టేడియంలో.. అశేష టీమిండియా అభిమానుల నడుమ.. 137 పరుగులతో హెడ్ చెలరేగాడు. బౌండరీల వర్షం కురిపిస్తూ చేతికే బ్యాట్ మొలిచిందా అన్నట్లు పరుగుల వరద పారించాడు. 120 బంతుల్లో 15 ఫోర్లు, 4 సిక్సర్ల సాయంతో అద్భుత శతకం సాధించి.. రోహిత్ సేనకు పీడకలను మిగిల్చాడు. తాజాగా.. ట్రవిస్ హెడ్ మరోసారి అదే తరహా సునామీ ఇన్నింగ్స్‌తో ప్రేక్షకులను అలరించాడు.

### అతడి పరుగుల దాహానికి ఇంగ్లండ్ బౌలర్లు బలి

ఈసారి అతడి పరుగుల దాహానికి ఇంగ్లండ్ బౌలర్లు బలయ్యారు. నాటింగ్‌హామ్‌లోని ట్రెంట్‌బ్రిడ్జ్ వేదికగా గురువారం జరిగిన వన్డేలో హెడ్ పరుగుల సునామీ సృష్టించాడు. 129 బంతులు ఎదుర్కొన్న అతడు ఇంగ్లండ్ బౌలింగ్‌ను చీల్చి చెండాడుతూ.. ఏకంగా 20 ఫోర్లు, 5 సిక్స్‌లు బాదాడు.

### రికార్డులు సాధించిన హెడ్

మొత్తంగా 154 పరుగులతో అజేయంగా నిలిచి ఇంగ్లండ్‌పై ఆస్ట్రేలియాకు విజయాన్ని అందించాడు. ఈ క్రమంలో పలు రికార్డులను ట్రవిస్ హెడ్ తన ఖాతాలో జమచేసుకున్నాడు. ఆస్ట్రేలియా తరఫున ఇంగ్లండ్‌పై వన్డేల్లో అత్యధిక వ్యక్తిగత స్కోరు సాధించిన రెండో ప్లేయర్‌గా నిలిచాడు. అంతకు ముందు షేన్ వాట్సన్ 2011లో 161 పరుగులతో అజేయంగా నిలిచాడు. ఇక ఆస్ట్రేలియా తరఫున వన్డే ఇన్నింగ్స్‌లో అత్యధిక ఫోర్లు(20) బాదిన మూడో క్రికెటర్‌గానూ హెడ్ మరో రికార్డు సాధించాడు. ఈ జాబితాలో డేవిడ్ వార్నర్(24), గ్లెన్ మాక్స్‌వెల్(21) హెడ్ కంటే ముందున్నారు. అయితే, ఈ రెండు ఘనతలతో పాటు మరో అరుదైన ఫీట్‌ను కూడా ఈ లెఫ్టాండర్ బ్యాటర్ అందుకున్నాడు.

### రోహిత్ శర్మ పేరిట ఉన్న రికార్డు బద్దలు

ట్రెంట్‌బ్రిడ్జి స్టేడియంలో వన్డే లక్ష్య ఛేదనలో విజయవంతమైన జట్టు తరఫున అత్యధిక వ్యక్తిగత స్కోరు నమోదు చేసిన క్రికెటర్‌గా హెడ్ చరిత్రకెక్కాడు. తద్వారా టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ పేరిట ఉన్న రికార్డును బద్దలుకొట్టాడు. 2018లో రోహిత్ ఇదే స్టేడియంలో 114 బంతుల్లో 137 పరుగులు చేసి భారత్‌ను గెలిపించాడు. ఇదిలా ఉంటే.. ఇప్పటికే రోహిత్ శర్మ సృష్టించిన ఓ అరుదైన రికార్డును హెడ్ బ్రేక్ చేసిన విషయం తెలిసిందే. వన్డే ప్రపంచకప్-2023 సందర్భంగా.. న్యూజిలాండ్‌పై హెడ్ 59 బంతుల్లోనే శతకం పూర్తి చేసుకున్నాడు. తద్వారా వన్డే వరల్డ్‌కప్ చరిత్రలో ఫాస్టెస్ట్ సెంచరీ నమోదు చేసిన తొలి ఓపెనర్‌గా హెడ్ నిలిచాడు. అంతకుముందు ఈ రికార్డు రోహిత్ పేరిట ఉండేది. ఇదే ఎడిషన్‌లో అఫ్గనిస్తాన్‌తో మ్యాచ్‌లో రోహిత్ 63 బంతుల్లోనే సెంచరీ మార్కు అందుకున్నాడు. ఇలా రోహిత్ సాధించిన రెండు అరుదైన రికార్డులను బద్దలు కొట్టాడు హెడ్.

### అత్యంత దురదృష్టవంతుడైన వ్యక్తి

ఇక వరల్డ్‌కప్ ఫైనల్లో టీమిండియాపై ఆసీస్ విజయం తర్వాత హెడ్ మాట్లాడుతూ.. ప్రపంచంలోనే అత్యంత దురదృష్టవంతుడైన వ్యక్తి బహుశా రోహితే అయ్యుంటాడని పేర్కొన్న విషయం తెలిసిందే. అద్భుత ఫామ్‌లో ఉన్నా జట్టుకు ట్రోఫీ అందించలేకపోయాడనే ఉద్దేశంతో హెడ్ అలా వ్యాఖ్యానించాడు.

## 116 పరుగులకే 8 వికెట్లు కోల్పోయిన బంగ్లా



చెన్నై: చిదంబరం స్టేడియంలో భారత్-బంగ్లాదేశ్ మధ్య జరిగిన మ్యాచ్‌లో బంగ్లాదేశ్ 38 ఓవర్లలో ఎనిమిది వికెట్లు కోల్పోయి 116 పరుగులతో ఆటను కొనసాగిస్తోంది. ప్రస్తుతం ఇండియా 260 పరుగుల ఆధిక్యంలో ఉంది. బంగ్లా బ్యాట్స్‌మెన్లలో షకిబ్ అల్ హసన్(32), లిట్టన్ దాస్(22), నిజ్మల్ హుస్సేన్ శాంటో(20), మెహిడీ హసన్ మిరాజ్(12), హసన్ మహ్మద్(09), ముష్పికర్ రహీమ్(08), షాద్మాన్ ఇస్లామ్(02), జకీర్ హసన్(03), మోమినల్ హక్(0) పరుగులు చేసి ఔటయ్యారు. ప్రస్తుతం క్రీజులో మెమడి హసన్ మిరాజ్(13), టస్కీన్ అహ్మద్(0) పరుగులతో బ్యాటింగ్ చేస్తున్నారు. టీమిండియా బౌలర్లలో జస్ప్రీత్ బుమ్రా మూడు వికెట్లు తీయగా అకావ్ దీప్, రవీంద్ర జడేజా చెరో రెండు వికెట్లు, మహ్మద్ సిరాజ్ ఒక వికెట్ తీశాడు. భారత జట్టు తొలి ఇన్నింగ్స్‌లో 376 పరుగులు చేసింది.

EDITOR, PRINTER, PUBLISHER AND OWNED BY SIRASALA SURESH KUMAR, # /639-1-7-15, NANDYAL ROAD, CPI COLONY, 4TH ROAD, TADIPATRI-515 411, Ananthapuramu Dist., (A.P.), PUBLISHED AT # 1/639-1-7-15,NANDYAL ROAD,CPI COLONY, 4TH ROAD,TADIPATRI-515 411,Ananthapuramu Dist.,(A.P).
Cell:9398156948,REG.RNI:APTEL/2023/86845, E-Mail:janamnews19@gmail.com